





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





ముంబైలో ముకేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో అంబానీ **-విజయవాడ, జూలై 13 (వార్తాప్రభ) :**


సంపుటి : 23 | సంచిక : 119 | ది.14-7-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

**● సంపద సృష్టి ద్వారా సంక్షేమం అందుతుంది...ప్రజల జీవితాలు మారుతాయి ● కూటమి గెలుపుతో ప్రజల్లో అంశాంతి పోయి...ప్రశాంతంగా, సంతోషంగా కనిపిస్తున్నారు ● రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలు పెట్టక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైంది ● ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే ప్రజలకు స్వాంతన ● హారే కృష్ణ మూవ్మెంట్, అక్షయ పాత్ర చేస్తున్న ఆధ్యాత్మిక సేవను అభినందిస్తున్నా ● అక్షయ పాత్ర ద్వారా మళ్లీ రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లు ప్రారంభిస్తాం :- నారా చంద్రబాబు నాయుడు ● కొలనుకొండ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వర ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు**





**అమరావతి, జూలై 13 (వార్తాప్రభ) :** ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి...ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్ మెంట్ తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగుల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రార్థనాలయాలు లేకపోతే ఎన్నో నేరాలు, ఘోరాలు జరిగేవి..** "ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, న్యాయ వ్యవస్థ...ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాల పాటు దేవున్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు. హరేకృష్ణ మూవ్ మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తోంది. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలనుకొండలో 6.5 ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు ము%శీ%దు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు...వారిలో 30 వాతం మంది తెలుగు వారు ఉన్నారు. నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామి. ప్రతి రోజు రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లేమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్ వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

**మంచి చేసే వారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు...సహకారం అందిస్తాం..** "అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కృష్ణాపుష్కరాల సమయంలో 3 లక్షల మందికి భోజనం అందించారు. అన్నా క్యాంటీన్ కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు..నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్ ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహా స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు..దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచికి వచ్చే ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు..మంచి చేసే వారికి సహకరిస్తాం. ప్రపంచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం, ఇస్కాన్ కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

# డయేరియా కట్టడికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు

**● పిడుగురాళ్ల లో రెండో సారి పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ**

**● వీలైనంత త్వరగా 100 శాతం డయేరియా నివారణకు ప్రయత్నిస్తున్నామని వెల్లడి**



**పిడుగురాళ్ల, జూలై 13 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లో డయేరియా కట్టడి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.డయేరియా పై సీఎం చంద్రబాబు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చించారు.డయేరియా ను అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.పిడుగురాళ్ల లో డయేరియా ప్రబలిన లెనిన్ నగర్,మారుతి నగర్ లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో కలిసి పర్యటించారు మంత్రి నారాయణ.ఇప్పటికే గురువారం ఒకసారి పిడుగురాళ్ల లో పర్యటించిన మంత్రి నారాయణ...రెండు రోజుల వ్యవధిలో మరొకసారి క్షేత్ర స్థాయి పర్యటన చేశారు..ముందుగా మారుతి నగర్ లోని పీహెచ్ సి లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.ఆ తర్వాత లేనిన నగర్,మారుతి నగర్ లో అన్ని వీధుల్లో శానిటేషన్,డ్రేయిన్ లలో సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించారు.మంత్రి నారాయణ స్వయంగా డ్రైన్ లో పూడిక తొలగించారు.ఆ తర్వాత ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించి తాజా పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి..లెనిన్ నగర్,మారుతి నగర్ లో మొత్తం 10 బోర్లు ఉండగా వాటిలో 8 బోర్లలో నీటిలో నైట్రేట్ ఉన్నట్లు పరీక్షల్లో బయటపడి ఒదని మంత్రి నారాయణ చెప్పారు.శనివారం కూడా ఈ రెండు ప్రాంతాల్లో కొత్తగా 7 డయేరియా కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు..మరో రెండు కేసులు కోనంకి గ్రామంలో వచ్చాయన్నారు..అయితే అందరి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు.. డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో డ్రైన్ లలో రెండు రోజుల్లోగా పూర్తిగా పూడిక తొలగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు..ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు.పిడుగురాళ్ల వ్యాప్తంగా ఉన్న 170 కిమి మేర డ్రైన్ లలో పూడిక తొలగించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి...పట్టణంలోని అన్ని హ్యాండ్ బోర్ల లో నీటిని పరీక్షించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు...వీలైనంత త్వరగా 100 శాతం డయేరియా నివారించేలా ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.ప్రజలంతా కాచి చల్లార్చిన నీరు తాగాలనీ సూచించారు.

# ఈ నెల 18 నుంచి 28 వరకు జనసేన క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం

**● 10 రోజులపాటు కొనసాగనున్న నాలుగో విడత సభ్యత్వ నమోదు ● ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ ● సమష్టిగా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పని చేద్దాం ● సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ లో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,జూలై 13 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహా క్రతువు మరోసారి ప్రారంభం కానుంది. ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం 10 రోజులపాటు నిర్వహించే ందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. మూడు నెలల క్రితమే పార్టీ క్రియాశీలక సభ్యుల సభ్యత్వ గడువు అయిపోయినప్పటికీ ఎన్నికల సమయం కావడంతో పార్టీ శ్రేణులను గందరగోళ పర్చకూడదని భావించి మూడు నెలలపాటు వర్తించే రెన్యూవల్ రుసుమును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చెల్లించారు. తాజాగా ఈ ఏడాదికి సంబంధించి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మళ్లీ ప్రారంభించనున్నారు. 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై శనివారం సాయంత్రం జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకులు, శ్రేణులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నమోదు ప్రక్రియ విధివిధానాలను వివ రించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మనలో ఉంటూ మన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు మనమ ంతా ఉన్నామనే భరోసాను క్రియాశీలక సభ్యత్వం ఇస్తుంది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా జనసేన పార్టీ ముందుకు సాగుతోంది. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేటుతో జాతీయ స్థాయిలో చర్చించుకునేలా పార్టీ విజయం సాధించడానికి అంతా సమష్టిగా కష్టపడ్డాం. వేయి మంది క్రియాశీలక సభ్యులతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు 6.47 లక్షల మంది క్రియాశీల సభ్యులతో కొనసాగుతోంది.

# సమర్ధ అధికారికి కీలక బాధ్యతలు

**● అబ్కారీ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్న ముఖేష్ కుమార్ మీనా**

**● ప్రధాన ఎన్నికల అధికారిగా శాంతియుత ఎన్నికలు , అత్యధిక పోలీంగ్ శాతం నమోదుతో చరిత్ర**



**అమరావతి, జూలై 13 (వార్తాప్రభ) :** సీనియర్ ఐఎఎస్ అధికారి ము ఖేష్ కుమార్ మీనా అబ్కారీ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా గురుతర బాధ్యతలలో ఉన్న మీనాను కేంద్ర ఎన్నికల సంఘం రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కీలక బాధ్యతలు అప్పటిస్తూ జిఓ ఎంఎస్ నెంబర్ 1250 జారీ చేసింది. 1998 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన మీనా అత్యంత సమర్ధుడైన అధికారిగా గుర్తింపు పొందారు. తనకు అప్పగించిన ఏ బాధ్యతనైనా నిపుణతతో నిర్వర్తిస్తారనే పేరుంది. ప్రత్యేకించి 2024 సార్వత్రిక ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారిగా మీనా అందించిన సేవలను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరు. ఎన్నికల ప్రశాంతంగా జరుగుతాయా అన్న చర్చకు ముగింపు పలుకుతూ పోలింగ్ ప్రక్రియను ముగించారు. హింసకు తావివ్వకుండా, రీపోలింగ్ వంటి పరిస్థితులు సైతం ఎదురుకాకుండా గట్టి చర్యలు తీసుకుని శాంతి యుతంగా ఆ ప్రకియను పూర్తి చేయించారు. మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక పోలింగ్ శాతాన్ని సాధించి ప్రజాస్వామ్య పునాదులను పటిష్టపరచటంలో తనదైన భూమికను పోషించారు. వివిధ రాజకీయ పక్షాలు తమ స్వలాభం కోసం ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు చేసిన దుశ్చర్యలను ఉక్కుపాదంతో అణిచివేసి నియమబద్ధ ఎన్నికలకు మార్గం చూపారు. మద్యం, నగదు, బహుమతుల పంపిణీకి అడ్డుకట్ట వేసి ఓటు హక్కు సద్వినియోగం అయ్యేలా చేపట్టిన చర్యలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

**వ్యవస్థలను గాడిలో పెట్టటం కత్తిమీద సామే..** గనులు, ఎక్సైజ్ శాఖను అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వం చేసిన అక్రమాలు అన్ని ఇన్ని కావు. నిబంధనలకు విరుద్ధంగా సహజ వనరుల దోపిడితో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. ఈ అవినీతి వ్యవహారాలను చంద్రబాబు నాయిడు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం సీరియస్ గానే తీసుకుంది. ఫలితంగా గత పాలకుల కుట్రలను వెలికి తీసే బాధ్యత కూడా మీనా పైనే ఉంది. రాష్ట్ర ప్రజలకు ఇసుకను దూరం చేసి, నిర్మాణ రంగాన్ని అతాకుతలం చేసిన నాటి పాలకుల అకృత్యాలను బహిరంగ పరిచి రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబెట్టవలసి ఉంది. మద్యం విషయంలో జరిగిన కుంభకోణాలకు అంతే లేదు. ప్రజలు ప్రాణాలను హరించేలా నాణ్యతా రహిత బ్రాండ్లను ప్రవేశపెట్టి వేల కోట్లు వెనకేసుకున్న నాటి పెద్దల భాగోతం బహిరంగ వరచవలసి ఉంది. ఇలా దిగజారిన వ్యవస్థలను గాడిలో పెట్టవలసిన అతి పెద్ద బాధ్యత ఇప్పుడు ముఖేష్ కుమార్ మీనా పై పడింది.

**రాజ్ భవన్ తొలి కార్యదర్శిగా పటిష్టమైన వ్యవస్థ రూపకల్పన ..** రాష్ట్ర విభజన అనంతరం కొద్ది నెలల వ్యవధిలోనే అత్యంత కీలకమైన రాజ్ భవన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. నూతన రాజ్ భవన్ వ్యవస్థకు అంకురార్పణ చేసి, అతితక్కువ కాలంలోనే దానికి ఒక సమర్ధ రూపును తీసుకువచ్చారు. సున్నా నుండి సమున్నత స్థాయికి రాజ్ భవన్ తీసుకువెళ్లారు. రాష్ట్ర తొలి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసలు అందుకున్నారు. అత్యాధునిక సాంకేతికత ఆలంబనగా రాజ్ భవన్ కార్యకలాపాలు జరిగేలా స్పష్టమైన ప్రణాళికలు అమలు చేసి ఆ వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడింప చేసారు. 2019 ఎన్నికల ఫలితాల తుదుపరి తొలుత సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ముఖేష్ కుమార్ మీనా గిరిజనుల సంక్షేమం విషయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలు వారి అభివృద్ధికి బాటలు వేసాయి. ఆర్ఓఆర్ యాక్టు అమలు విషయంలో పారదర్శకంగా, సమర్ధవంతంగా వ్యవహరించారు.

**పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించిన మీనా..** పర్యాటక, భాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్యదర్శిగా మీనా అధ్భుతాలు సృష్టించారనే చెప్పాలి. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో అవాంతరాలను అధికమిస్తూ రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రగా రూపుదిద్దే ప్రయత్నంలో విజయం సాధించారు. మీనా రెండు సంవత్సరాల పదవీ కాలంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కేంద్ర ప్రభుత్వం నుండి 36 అవార్డులు పర్యాటక శాఖను వరించాయి. వరుసగా రెండు సార్లు కేంద్ర ప్రభుత్వం నుండి సమీకృత పర్యాటక అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా ఎపిని నిలపటం సాధారణ విషయం కాదు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన "ఎఫ్1హెచ్20" పవర్ బోట్ రేసింగ్, బెలూన్ ఫెస్టివల్ వంటివి ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పర్యాటక పటంపై సుస్థిర స్థానాన్ని కల్పించాయి. ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాగరమాల వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రానికి అత్యధికంగా నిధులు విడుదల చేయించిన ముఖేష్ కుమార్ మీనా, అయా పనులను సైతం నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయించి మన్ననలు అందుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంతో సహా రెండు పర్యాయాలు అబ్కారీ కమీషనర్‌గా విధులు నిర్వహించిన మీనా అత్యంత ప్రతిభావంతమైన అధికారిగా పేరు గడించారు. అక్రమమద్యానికి అడ్డుకట్ట వేస్తూ జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించి అప్పట్లో ఎన్నికల కమీషన్ అభినందనలు అందుకున్నారు. తన సర్వీసులో విభిన్న పదవులను అలంకరించిన మీనా తనదైన శైలిలో పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. తన పదవీ కాలంలో నెల్లూరు, విశాఖపట్నంలలో అసిస్టెంట్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ, కర్నూలు జాయింట్ కలెక్టర్, ప్రకాశం, కర్నూలు కలెక్టర్, సిఎస్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, విశాఖపట్నం నగర పాలక సంస్థ కమీషనర్, క్రీడాభివృద్ధి సంస్థ ఎండి, ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి, రాష్ట్ర విభజన వంటి అత్యంత కీలక సమయంలో హైదరాబాద్ కలెక్టర్, జిఎడి కార్యదర్శి పదవులలో మీనా రాణించారు. పరిశ్రమలు (ఆహార శుద్ధి), అర్థిక (వాణిజ్య పన్నులు), చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. సమర్ధుడు, సౌమ్యునిగా పేరున్న మీనాకు ప్రభుత్వం ఇప్పుడు అందించిన బాధ్యతలు కత్తి మీద సామే అని చెప్పాలి.

# బిజెపి మతతత్వ రాజకీయాలకు ఎదురుదెబ్బ

**● రాజ్యాంగ మార్పు ప్రయత్నాలను ప్రజలు అడ్డుకున్నారు ● అందుకే కేంద్రంలో మెజార్టీ కోల్పోయింది ● సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ. బేబీ ● దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి విస్తరణ అడ్డకోవాలని వేదిక శక్తులకు పిలుపు ● గత ఎన్నికలతో పోలిస్తే సిపిఎం బలపడింది**



**విజయవాడ,జూలై 13 (వార్తాప్రభ) :** కేంద్రంలో గత పదేళ్లుగా బిజెపి, మోడీ అనుసరిస్తున్న మతతత్వ రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని, అందువల్లే 2024 ఎన్నికల్లో కేంద్రంలో పట్టుకోల్పోయిందని సిపిఎం పొలిట్బ్యూరో సభ్యులు ఎం.ఏ. బేబీ అన్నారు. సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం శుక్రవారం వడ్డేశ్వరంలోని సుందరయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రారంభమయ్యాయి, ప్రారంభం సందర్భంగా పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వై.కేశవరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో ఏం.ఏ. బేబీ మాట్లాడుతూ గత పదేళ్లుగా తీవ్ర మతోన్మాద విధానాలు అనుసరించిన బిజెపి, సంఘపరివార్ శక్తులకు ఈ ఎన్నికల్లో అడ్డుకట్ట పడిందని అన్నారు. 2025లో వందేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో దేశంలో మతతత్వ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు బిజెపి విశ్వప్రయత్నాలు చేసిందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా దేశంలో ఉన్న ఇతర, ప్రాంతీయ పార్టీలను కలుపుకుని మెజార్టీ సాధించాలని ప్రయత్నించారని పేర్కొన్నారు. అయితే దేశంలో అనేక పార్టీలు బిజెపి తీరును తీవ్రంగా వ్యతిరేకించాయని, అటువంటి వారిలో ఇద్దరు సిఎంలను జైల్లో పెట్టించి నియంతృత్వంగా వ్యవహరించారని విమర్శించారు. వీటిని ప్రజలు సహించలేదని, రాజ్యాంగాన్ని మార్చి మతతత్వ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలన్న వారి ప్రయత్నాలను ప్రజలు అడ్డుకున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా పార్లమెంటులో 20 శాతం సంఖ్యాబలాన్ని కోల్పోయిందని అన్నారు. అయితే టిడిపి, జెడియు లాంటి పార్టీలు కొన్ని బిజెపికి ఊతకర్రలా మారాయని, వారు కూడా పునరాలోచించుకోవాలని తెలిపారు. ఒక్కసారి బిజెపితో పొత్తు పెట్టుకుంటే ధృతరాష్ట్ర కౌగిలిలో ఇరుక్కున్నట్లేనని హెచ్చరించారు. బిజెపి ఫాసిస్టు విధానాలను అర్థం చేసుకోలేని కొన్ని ప్రాంతీయ పార్టీల వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి ఓట్లు పెరిగాయని, దీని ప్రభావాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. కేరళలో బిజెపి బలపడిన త్రిస్సూర్లో కాంగ్రెస్ ఓట్లు తగ్గాయని గుర్తించాలన్నారు. అలాగే ఉత్తరప్రదేశ్లో గతంలో ఉన్న బిజెపి సీట్లు తగ్గాయని, ఆ పార్టీకి రాజకీయ అస్త్రంగా మారిన అయోధ్యలో ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోయారని పేర్కొన్నారు. ఒకవైపు పార్లమెంటులో పూర్తి మెజార్టీ లేకపోయినా నియంతృత్వ విధానాలను మాత్రం కొనసాగిస్తున్నారని, 150 మంది ఎంపిలను ఒకేసారి సస్పెండ్ చేసిన ఓం బిర్లా లాంటి వ్యక్తిని మరలా స్పీకర్ను చేశారని, సంఘపరివార శక్తులకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. వారి ప్రమాదాన్ని ఎపిలో చంద్రబాబు, బీహార్లో నితీష్ గుర్తించాలని, లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. అదే సమయంలో దేశంలో గత ఎన్నికలతో పోలిస్తే సిపిఎం బలపడిందని, వచ్చిన ఓట్ల సంఖ్యా పెరిగిందని అన్నారు. దీని స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిలబడి పోరాడాలని, మతతత్వ రాజకీయాలను ఎదుర్కొవాలని సూచించారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యరేతికిస్తామని చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు దానిని కాపాడటం ఆయన బాధ్యతని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును, అమరావతి రాజధానిని పూర్తి చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్, మాజీ ఎంపి పి.మధు పాల్గొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశాలకు ఎం.ఏ.గఫూర్, కె.లోకనాథం, డి.రామదేవి, పి.అప్పలనర్స అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. తొలుత పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సమావేశానికి ఆహ్వానం పలికి, నిర్వహణ కమిటీలను ప్రకటించారు.

# స్పోర్ట్స్ అథారిటీని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం

**● అందరి సహకారంతో అభివృద్ధి సాధిస్తాం ● క్రీడా కుటుంబ సభ్యులందరం టీం వర్క్ తో పని చేస్తాం ● పదేండ్ల విధ్వంసం నుండి వికాసం వైపు క్రీడారంగాన్ని నడిపిస్తాం ● స్పోర్ట్స్ అథారిటీ నూతన ఛైర్మన్ కే. శివసేనారెడ్డి**

**హైదరాబాద్,జూలై 13 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల సంక్షేమానికి, క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని స్పోర్ట్స్ అథారిటీ గౌరవాన్ని ఇనుమడింప చేసే విధంగా పక్కా ప్రణాళికతో, కార్యాచరణతో ముందు కెళ్తామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కే. శివసేనారెడ్డి అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నూతన ఛైర్మన్ గా శనివారం జిఎంసి బాలయోగి స్టేడియంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అందరి సలహాలు సూచనలతో , రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమూల మార్పు తేవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేస్తున్న కృషికి తోడ్పాటుగా క్రీడారంగంలో కూడా సమూల మార్పులు తీసుకు రావడానికి తన పదవీకాలంలో నిరంతరం పాటు పడతానని ఆయన అన్నారు. క్రీడల్లో ప్రోత్సాహానికి అధికప్రాధాన్యత దక్కే విధంగా,క్రీడా ప్రతి కార్యక్రమాలు యువతను భాగస్వామ్యంచేస్తూ సమగ్ర క్రీడా వికాసమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో క్రియాశీలకమైన క్రీడా వాతావరణం నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థను ఒక అత్యున్నతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ఒక టీం వర్క్ తో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం


**14-7-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు,
జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం
తిథి : అష్టమి సా.5.26 వరకు
నక్షత్రం : చిత్త రా.10.06 వరకు
వర్జ్యం : ఉ.6.00 వరకు తె.4.42 లగా..
దుర్ముహూర్తం : సా.4.54 నుండి 5.46 వరకు
రాహుకాలం : సా.5.02 - 6.39
మంచి సమయం : ఉ. 6.40 నుండి 7.40 వరకు
సూర్యోదయం : 5.38కి
సూర్యాస్తమయం : 6.39కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు





12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు మిశ్రమ ఫలితాలను పొందుతారు. వ్యాపారంలో ఒక ప్రత్యేక రోజు ఈరోజు ఖరారు చేయబడొచ్చు. ఇది భవిష్యత్తులో మీకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. మీ ఆర్థిక స్థితి బలపడుతుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషంగా గడుపుతారు. మీరు ఏదైనా శుభకార్యాలలో పాల్గొంటారు. ఈ కారణంగా మీరు మరింత బిజీగా ఉంటారు. అయితే వీటన్నింటి మధ్య, మీ పనిని వదిలిపెట్టకూడదు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీరు సకాలంలో పనులన్నీ పూర్తి చేయాలి. ఈరోజు కొత్త ప్లాన్‌లు మీ మనసులోకి వస్తాయి. ఇది మీ వ్యాపారానికి మంచి ఊపును తెస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులకు చాలా లాభదాయకంగా ఉంటుది. ఉద్యోగులకు సమయం అనుకూలంగా ఉంటుంది. మీ ఆలోచనలకు అనుగుణంగా వాతావరణం సృష్టించబడుతుంది. మీ సహోద్యోగులు కూడా మీకు పూర్తి మద్దతు ఇస్తారు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. మీ జీవిత భాగస్వామిని ఒప్పించడంలో మీరు విజయం సాధిస్తారు. ఈరోజు, మీ సహోద్యోగులు పనిలో ఉన్న సీనియర్ అధికారులు మీ పనిలో అడ్డంకులుగా మారొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలు ఎదరవుతాయి. మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి. మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో విభేదాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ మాటలను నియంత్రించాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబసభ్యుల నుంచి కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. అంతేకాదు ఆస్తికి సంబంధించిన విషయాలలో ఈరోజు కొన్ని సమస్యలను సృష్టించొచ్చు. సామాజిక, రాజకీయ రంగాలలో కూడా మీ విశ్వసనీయత పెరుగుతుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు ..** ఈ రాశి వారిలో పని చేసే వారికి మంచి ఫలితాలొచ్చే అవకాశం ఉంది. రోజంతా వ్యాపారంలో లాభదాయకమైన అవకాశాలు ఉన్నాయి. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. ఈరోజు మీరు కుటుంబంలో ఆనందం, శాంతి, స్థిరత్వాన్ని అనుభవిస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ అవసరాలకు కొంత డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరోవైపు మీ తల్లి ఆరోగ్యం కొంత క్షీణించే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.


**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భాగస్వామ్యంతో ఏదైనా వ్యాపారం చేసి ఉంటే అది ఈరోజు మీకు మంచి లాభాలొస్తాయి. ఈరోజు మీరు ఇంటి అలంకరణ కోసం కొన్ని వస్తువులను కొనుగోళ్లు చేయొచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. మీ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకండి. లేకుంటే నష్టపోవాల్సి రావచ్చు. మీరు వ్యాపారంలో ఏదైనా లావాదేవీ చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఎంతో లాభదాయకంగా ఉంటుంది. ఈరోజు కష్టాల్లో ఉండే వారికి మీ శక్తి మేరకు సాయం చేయాలి. మీ కుటుంబ జీవితంలో కొంత అసమ్మతి ఉండొచ్చు. మీ మధురమైన ప్రవర్తనతో దాన్ని పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com



ప్రొ॥ జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
Maha Shivratri
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలసిచమరియు
మీ జీవిత భద్రత కొసం లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA



SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047



Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## ఏపీలో ఒకేసారి 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,జూలై 13 (వార్తాప్రభ) :** ఏపీలో ఒకేసారి 37 మంది ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. తాజాగా బదిలీ అయిన వారిలో పలు జిల్లాల ఎస్పీలు కూడా ఉన్నారు. అయితే, పలువురికి ఇంకా పోస్టింగ్ వేయలేదు. వారిని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పల్నాడు ఎస్పీ మలికాగార్గ్, బాపట్ల ఎస్పీ వకుళ్ జిందాల్ కూడా ఉన్నారు. తాజా బదిలీల్లో వకుళ్ జిందాల్ ను విజయనగరం జిల్లా ఎస్పీగా, మలికాగార్గ్ ను విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ గా నియమించారు.


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# పతనమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకోవాలి

**రిటైర్డ్ ఐఎయస్ అధికారి డాక్టర్ పి.వి.రమేష్**



**గుంటూరు, జూలై 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థ పతనమైందని, 14 లక్షల కోట్లకు అప్పులు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రమేష్ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన గుంటూరులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ పి.వి. రమేష్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతిరోజు 75 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని మరో 175 కోట్ల రూపాయలు ప్రతిరోజు అప్పులు చేసే దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. రాష్ట్ర విభజన ద్వారా తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. గత ప్రభుత్వం చట్టబద్ధ దోపిడీ చేస్తూ మోసపూరిత వ్యాపార సంస్థగా మారిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో 80 శాతం ఉద్యోగులకు ఎలాంటి పని ఉండటం లేదన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రజలను కులాల ప్రాతిపదికగా విభజించి ఓట్లు పొందాలని భావిస్తున్నాయన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకతను పెంచి, దళారి వ్యవస్థను తొలగించాలన్నారు. ఇంగ్లాండ్ లో అమలవుతున్న వైద్య విధానం మనదేశంలో కూడా అమలు చేస్తేనే పేదలకు మంచి వైద్యం లభిస్తుందన్నారు. మట్టి, ఇసుక, మైనింగ్ లాంటి సహజ వనరులను గత పాలకులు దోచుకుని అవినీతిని తారా స్థాయికి తీసుకుని వెళ్ళినారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్క శాతం జనాభా చేతిలో 44 శాతం ఆస్తులు, 24 శాతం ఆదాయం కలిగి ఉన్నారని, అట్టడుగు ఉన్న 50శాతం ప్రజలు కేవలం ఐదు శాతం ఆస్తులు కలిగి ఉన్నారని అన్నారు.ప్రజలలో కష్టపడే తత్వం,పని సంస్కృతిని, నైపుణ్యాలను పెంచాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రెండు వేల జనాభా ఉన్న గ్రామాలలో ప్రతి సంవత్సరం సచివాలయ సిబ్బంది,వాలంటీర్లకు 60 లక్షల రూపాయలు జీతాల రూపంలో చెల్లిస్తున్నారాని ఆయా గ్రామాలలో 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులు కూడా జరగడం లేదన్నారు. రేషన్ బియ్యాన్ని 98 శాతం లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని కిలో బియ్యం ఏడు రూపాయలు నుండి పది రూపాయలు వరకు మద్య దళారీ లకు అమ్ముతూ అవినీతి పెరగడానికి దోహదపడుతుందన్నారు. ఈ పరిస్థితులలో మంచి నాణ్యత గల సన్న బియ్యం అందించాలని కోరారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశ, విదేశాలలో అపారమైన అనుభవం కలిగి నీతి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన రిటైర్డ్ ఐఎయస్ అధికారి డాక్టర్ పి.వి రమేష్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, మానవత సంస్థ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్, ఎం. కోటేశ్వరరావు, ప్రవేట్ విద్యాసంస్థల ఉపాధ్యక్షులు మేకల రవీంద్రబాబు, మానవత పూర్వ కార్యదర్శి రమణబాబు, తదితరులు ప్రసంగించారు.

# మంత్రి సవిత ను కలసిన చేనేత నాయకులు



**పెడన,జూలై 13 (వార్తాప్రభ) :** చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న తొలి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఆ శాఖ మంత్రి సవితను శనివారం నాడు పలువురు చేనేత నాయకులు కలిశారు.ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెడన నియోజకవర్గానికి విచ్చేసిన చేనేత శాఖామంత్రి సవితకి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీరు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా కమిటీ అధ్యక్షుడుపిచ్చుక ఫణికుమార్ ప్రధాన కార్యదర్శి ఆకురాతి జనార్ధన్ రావు కోశాధికారి తాళ బాలాజీ సభ్యులు బళ్ళ సాంబశివరావు పడవల త్రినాథ్ తదితరులు మంత్రిని కలిశారు.

# శ్రీ వాసవి మాతకు ఆషాడ సారే సమర్పించిన వాసవిమహిళా మండలి



**పెడన,జూలై 13 (వార్తాప్రభ) :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని పెడనపట్టణ శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో శ్రీ వాసవి అమ్మవారికి పార్వతిదేవి అలివేలుమంగ పద్మావతి మహిషాసుర మర్దని, బాలాత్రిపుర సుందరి అమ్మవార్లకు పెడనలోని గ్రామ దేవత పైడమ్మ అమ్మవారికి అగస్తేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ దేవి అమ్మవారికి శ్యామలాంబ గుడిలో శ్యామలాంబ అమ్మవారికి ముత్యం గుడి చిన్న పైడమ్మ అమ్మవారికి ఆషాఢ సారె చలిమిడి చీర పసుపు కుంకుమ గాజులు పువ్వులు స్వీట్స్, పండ్లు మొదలగునవి శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు వందమంది ఆషాఢ సారె అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు లలిత పారాయణం మహాలక్ష్మి అష్టకం, లింగాష్టకం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఆషాఢ సారె సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి, కొమ్మూరి శారద కొల్లూరి మంజులత అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ఉపాధ్యక్షులు జవ్వాజి మాధవి తమ్మన అన్నపూర్ణ కార్యదర్శులు కొమ్మూరి సంధ్యారాణి కొల్లిపర సుందరి కొత్త ప్రసన్నలక్ష్మి కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ జల్లూరి నిర్మల మామిడి రేణుక జల్లూరి పద్మావతి మామిడి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి: మంత్రి శుభాష్ కు వినతి



**అమలాపురం,జూలై 13 (వార్తాప్రభ) :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డా .బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీ, బాయిలర్ బీమా, వైద్య సేవలు మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎదురుకొంటున్న ప్రధాన సమస్యలు, పదోన్నతి, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని ప్రభుత్వా ఇంజనీరింగ్ శాఖలో రేషనలైజ్ చేయమని కోరారు.దీనిపై మంత్రి సానుకులంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# రేపు ఉదయం దివిసీమకు పట్టిసీమ నీటి విడుదల



**కోడూరు,జూలై 13 (వార్తాప్రభ) :** మోపిదేవి వార్పు వద్ద నుంచి దివిసీమలోని ప్రధాన కాలువలకు పట్టిసీమ జలాలను విడుదల చేసే మహోత్సవం ఆదివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఇరిగేషన్ శాఖ డీఈఈ రావెళ్ళ రవికిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవానికి అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేస్తారని తెలిపారు. కావున రైతు సోదరులు విచ్చేసి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# నేడు శ్రీ గంగానమ్మ అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ



**కోడూరు,జూలై 13 (వార్తాప్రభ) :** ఆషాడమాస సంధర్భాన్ని పురస్కరించుకుని కోడూరు గ్రామంలో కొలువై ఉండి కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవారికి ఆషాడ సారె సమర్పిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీనివాస శర్మ తెలిపారు. ఆదివారం కోడూరు శివారు యర్రారెడ్డి పాలెం గ్రామస్తులు సారెను అమ్మవారికి సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గంగానమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జూలై 13 (వార్తాప్రభ):**ప్రభ్మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుబాయ్ లో తన్మయి ఆర్ట్ స్టూడియో ని నెలకొల్పి ఎందరికో భారతీయులకి,విదేశీయులకి కూచిపూడి నృత్యం లో శిక్షణ ఇస్తున్న నాట్యగురువులు ప్రీతీ తాతంభొట్ల దుబాయ్ లో కూచిపూడి నృత్యం లో శిక్షణ తీసుకుంటున్న శిష్యులు కుమారి రామాస,లక్ష్మి , మనోజ్ఞ,ప్రవళిక,వైష్ణవి, వీక్షితాః, హ్యాంవిత,లాలనశ్రీ,సాన్విరెడ్డి,ప్రాంజల్,అమృత ప్రవళిక,ప్రణవి లు శనివారం శిల్పారామం లో చక్కని ప్రదర్శనలు ఇచ్చారు. గణేశా పంచరత్న,రామాయణ శబ్దం, స్వాగతం కృష్ణ,అంబాష్టకం, బాలకనకమయ,నంద నందన గోపాల,భోశంభో మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి.



**కూకట్ పల్లి, జూలై 13 (వార్తాప్రభ):**కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారందరికీ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచనలతో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి ఇబ్బంది కలగదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి దశలవారీగా పదవులు వస్తాయని, ఇతర పార్టీ నేతలు చేరినంత మాత్రాన గత కొన్నేళ్ల నుండి ఉన్న కాంగ్రెస్ నేతలకు పదవులు రావని అపోహ ఉండకూడదని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరినా కొత్త పాత కలయికతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఆ దిశలోనే క్రింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని మరోరకంగా అపోహతో పడకూడదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారధిగా ఉండి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, తూము వేణు, సంజీవరావు, మేకల మైకల్, లక్ష్మణ్ వైస్ చైర్మన్ మాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు, పుష్పా రెడ్డి, విట్టల్ రెడ్డి, తూము సంతోష్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, ఫణీంద్ర కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, రమేష్ ముదిరాజ్, మధు గౌడ్, మేకల రమేష్ కుమార్, రాజేంద్ర కుమార్, చున్ను భాష , మస్తాన్ రెడ్డి, సోషల్ మీడియా శేఖర్, సచిన్ పటేల్, నాగమల్లేశ్వరరావు, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్ అథారిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూలై 13,(వార్తప్రభ):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బదిలీల మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలి

:తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, ,జూలై 13,(వార్తప్రభ)** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ బదిలీలకు సంబంధించిన అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 80 విడుదల చేసి పది రోజులు గడిచినా, ఉన్నత విద్య శాఖలోని ఇంటర్ డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగులకు బదిలీలకు సంబంధించిన శాఖపరమైన మార్గదర్శకాలను విడుదల చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతుంది. ఈనెల 20 వరకు మాత్రమే, సాధారణ బదిలీలకు అవకాశం ఉన్నందున వెంటనే బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయాలని, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. మార్గదర్శకాలు విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల ఉద్యోగుల్లో చాలా మానసిక ఆందోళన నెలకొన్నదని వారన్నారు. రెండేళ్లు కనిష్ట పరిమితిని ఒక సంవత్సరం తగ్గించి ఒక సంవత్సరం పూర్తి చేసిన వాళ్లకు కూడా రిక్వెస్ట్ బదిలీలకు అవకాశం కల్పించాలని, అదేవిధంగా మల్టీ జోనల్ రీ అలాట్మెంట్స్ కూడా అవకాశం కల్పించేలా గైడ్లైన్స్ లో పొందుపరచాలని కోరారు.

## మురికి కూపంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్....

◆ గత కొన్నేళ్లుగా వరద నీరుతో నిండి బురదమయంగా రోడ్లు .... ◆ గత పాలకుల నిర్లక్షమో, ప్రస్తుత పాలకులు పట్టించుకోకపోవడమో..... ◆ వర్షాకాలమొస్తే కొన్ని కాలనీలల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న ప్రజలు.....



**జవహర్ నగర్,జూలై,13:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ల్లో అభివృద్ధి ఊసే ఎరగని కాలనీలు ఎన్నో , గత కొన్నేళ్లుగా వర్షా కాలము వస్తే చాలు రోడ్ల నిండా నీళ్లు, బురదమయంగా రోడ్ల తో పగలనక,రాత్రనక పనులకు వెళ్లొచ్చే ప్రజలు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని ఇండ్లకు చేరుకోవల్సి వస్తుందంటూ, ఈ వర్షాకాలంలో పనులకు ఇంటి పెద్ద వెళ్లొచ్చే లోగ ఇంటి చుట్టుపక్కల బురదతో కానీ, వరద నీళ్లతో కానీ నిండి ఉంటాయని ప్రస్తుతానికి ఈ రోజు కురిసిన వర్షానికి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ, బిజెఆర్ నగర్, సంతోష్ నగర్, వైఎస్సార్ నగర్, మల్లికార్జున నగర్ కాలనీలతో పాటు చాలా కాలనీలల్లో ఇదే పరిస్థితి నెలకొందని...ఇలా ఉంటే మా పరిస్థితి ఏం కావాలని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్షమో లేక ఇప్పుడున్న పాలకుల నిర్లక్షమో కానీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో వర్షాకాలం వస్తే బతుకు భారంగా, భయంగా ఉంటుందనీ మీడియా మిత్రులతో జవహర్ నగర్ స్థానికులు యాట రామకృష్ణ తమ గోడు విన్న వించుకున్నారు....జవహర్ నగర్ పాలకులు వర్షాకాలం కారణంగా లోతట్టు ప్రాంతాలలో కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయాలనీ మీడియా మిత్రులను అధికారులను, పాలకులను రామకృష్ణ కోరారు...

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ వల్లి, జులై 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ ఆరెకెపూడి గాంధీ నేతృత్వంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నివాసం జూబ్లీహిల్స్ లో వారి చేతుల మీదుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేర్లింగంపల్లి అభివృదే లక్ష్యంగా భావించి కాంగ్రెస్ లో చేరారని అదేవిధంగా తాము కూడా పాపిరెడ్డి నగర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని అన్నారు. పాపిరెడ్డి నగర్ లో ఎప్పుడు ఏలాంటి సమస్య వచ్చినా పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనరసయ్య, డాకూరి అక్కిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, శోభా కృష్ణారెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,కరుణ శ్రీ రెడ్డి, పద్మ,లక్ష్మమ్మ యాదవ్,భూలక్ష్మి మరియు ఇతర కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది.

## జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 13 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ లోని ఆర్.ఎస్ బ్రదర్స్ వద్ద నుండి మియాపూర్ విశ్వనాథ్ గార్డెన్స్ వరకు ఇస్కాన్ మియాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తదనంతరం రథయాత్ర ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,ఆహ్వానించిన ఇస్కాన్ మియాపూర్ వారికి ధన్యవాదాలు తెలిపారు,ఆ జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తివేదాంత స్వామి ప్రభూపాద, మియాపూర్ ఇస్కాన్ పెద్దలు, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మనోహర్ , రాజేష్ గౌడ్,బాలాజీ,ఠాకూర్, అశేష భక్త ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడికి బీసీ సంఘీయులు తరలి రావాలి

◆ పిలుపునిచ్చిన రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్, జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )**శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి జూలై 15 తారీఖున బి సి ఐక్యవేదిక రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేర్లింగంపల్లి బీసీ ఐక్యవేదిక సంఘం పిలుపునిచ్చారు. అన్ని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కులాలన్నీ ఏకమై విద్యార్థుల పక్షాన పోరాడి విద్యార్థులకు ఉద్యోగాలు అవకాశాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రభుత్వాలు కల్పించడమే లక్ష్యంగా పోరాటం చేయాలని అన్ని కుల సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చదువుకున్న ఉద్యోగులకు ఉద్యోగాలు కల్పన చేయాలి అని అన్నారు. శేరిలింగంపల్లి బీసీ వేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీల కులగలను వెంటనే చేపట్టాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలకు న్యాయం జరిగే విధంగా దామాషా పద్ధతిని రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కృష్ణ వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోయింది విద్యార్థులు ఉద్యోగాలు లేక మత్తుకు బానిసలైతున్నారు. ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. నరసింహ ముదిరాజ్, కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు పాల్గొని జూలై 15 సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## “ ఆర్టీసీ బస్సు నడిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి”

◆ ఆర్టీసీ బస్సు నడిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 13 (వార్తప్రభ):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ బస్సు నడిపి డ్రైవర్లకు ఉత్సాహం నింపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బస్సులను ఎమ్మెల్యే కల్వకుర్తి పట్టణ బస్టాండులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మీదుగా వెళ్లే బస్సును స్వయంగా ఎమ్మెల్యే నడిపారు. డ్రైవింగ్ పై పూర్తి పట్టు ఉండడంతో ఎమ్మెల్యే బస్సులు నడిపారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

## నూతనంగా చాయ్ దునియా టీ స్టాల్ ప్రారంభోత్సవం



**నిజాంపేట్ జూలై 13 (వార్తాప్రభ)** : నిజాంపేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన చాయ్ దునియా టీ స్టాల్ ను శనివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంగా శ్రీనివాసరావు, వరగాని వాసు, మామిళ్ళపల్లి శ్రీనివాన్, రామచంద్రనాయక్, దాసరి చందు, వర్మ రాజు, ప్రశాంత్, రామానాయుడు, సుబ్బారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నిజాంపేట్ జూలై 13 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ సాయి నగర్ కు చెందిన దేవా, సాయి, రాఘవేందర్, సురేష్, నవీన్, లక్ష్మణ్ లు కలిసి శనివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్,126 డివిజన్ అధ్యక్షులు గణేష్, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కాశీనాథ్ యాదవ్



**కూకట్ పల్లి, జులై 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమక్షంలో శనివారం జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కాశీనాథ్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ శేర్లింగంపల్లి ప్రజల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. కావున వారి వెంటే తాము కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## “ టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే”.



**హైదరాబాద్/ ఎల్బీనగర్, జూలై 13 (వార్తప్రభ):** గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రస్తుతం 6స్లాబుల నిర్మాణం జరిగిందని ,ప్రతి 25 - 30రోజుల వ్యవధిలో ఒక్కో స్లాబ్ నిర్మాణం జరుగుతుందని వివరించారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ స్థాయిలో టీమ్స్ హాస్పిటల్ నిర్మించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ఈ మంత్రుల వేగం.. చంద్రబాబు కంటే ఎక్కువేగా..!

ఈ మంత్రులు ఫాస్ట్ బాస్%-% అనే మాట వినిపిస్తోంది. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులు బిజీబిజీగా గడపడంతో పాటు ఫాస్ట్ ఫాస్ట్ గా పనులు చేస్తుండటం అందరిని ఆశ్చ ర్యానికి గురిచేస్తుంది. చంద్రబాబు చాలా ఆచితూచి తన టీంను ఎంపిక చేసుకున్న విషయం తెలిసిందే. అనేక మంది సీనియర్లను కూడా ఆయన పక్కన పెట్టి కొత్తవారికి ఈసారి పగ్గాలు అప్పగించారు. ఎంపిక విధానం ఎలా చేశారు అనేది ఆయన చెప్పకపోయినా మంత్రులు తాము చేస్తున్న పనితీరులో చంద్రబాబు ఎలా ఎంపిక చేశారు అనే విషయాన్ని స్పష్టంగా గమనించేలా చేస్తున్నారు. ఉదాహరణకు అద్దంకి ఎమ్మెల్యే విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అలాగే కొండపి ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, అదేవిధంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వంటి వారు చాలా దూకుడుగా ముందుకు సాగుతున్నారు. అద్దంకి ఎమ్మెల్యే మంత్రి గొట్టిపాటి రవికుమార్ తాజాగా కడపలో పర్యటించారు. ఈ సందర్భంగా తమ పొలాల్లో విద్యుత్తు లైన్లు వేలాడుతున్నాయని, దీనివల్ల సాగుకు ఇబ్బంది కలుగుతుందని కొందరు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య గడిచిన ఐదేళ్లుగా కూడా వారిని వెంటాడింది. కానీ ఎవరూ పట్టించుకోలేదు. గొట్టిపాటి రవి మాత్రం తనకు ఫిర్యాదు అందిన రెండు గంటల వ్యవధిలోని విద్యుత్ అధికారులను రంగంలోకి దింపి విద్యుత్ స్తంభాలు నాటించి వారి సమస్యను పరిష్కరించారు. ఇక, హోం మంత్రి అనిత విషయాన్ని పరిశీలిస్తే.. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల విజయవాడలో తలెత్తిన ఘటన కావచ్చు, అంతకుముందు నెల్లూరులో చోటు చేసుకున్న అత్యాచార ఘటన కావచ్చు తక్షణం స్పందిస్తున్నారు. అదేవిధంగా.. వర్షాలు ఎక్కడైనా పడుతున్నాయని తెలియగానే అనిత క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు అండగా ఉ ంటున్నారు. మరో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కూడా తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి వెంటనే కృషి చేస్తున్నారు. జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఆయన మంత్రిగా ఉంటూనే ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఖరీఫ్ సాగు సాగుతున్న క్రమంలో సాగినీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్న రైతుల విజ్ఞప్తి మేరకు ఆయన క్షేత్రస్థాయిలోనే పర్యటిస్తూ అక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కనిపిస్తున్నారు. ఇక బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సవిత కూడా తొలిసారి పగ్గాలు చేపట్టారు. కానీ, ఆమె కూడా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ బీసీ హాస్టల్ ను తనిఖీ చేస్తున్నారు. బీసీ పథకాల విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. వారు తీసుకునే ఆహారం వారి వసతి. హాస్టల్ దుస్థితిని కూడా ఆమె తెలుసుకుంటున్నారు. అంతేకాదు ఆవిడ తన వ్యక్తిగత ఫోన్ నెంబర్లు కూడా విద్యార్థులకు ఇస్తూ ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలని చెప్పడంతో పాటు వారు ఫోన్ చేయగానే కూడా స్పందిస్తున్నారు. దీంతో చంద్రబాబు టీంపై ప్రశంసల జల్లు కురుస్తోంది.

## జిల్లా కోర్టులో స్టాంప్ వెండర్ నియమించాలి!!!


■ బ్లాక్ మార్కెట్ ను నివారించాలి!!!



**మచిలీపట్నం జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం జిల్లా కోర్ట్ ప్రాంగణం లో స్టాంప్ వెండర్ లేక జిల్లా లో వివిధ ప్రాంతాలు నుండి మచిలీపట్నం వచ్చే స్థానిక న్యాయవాదులు కక్షిదారులు త్రీవ ఇబ్బందికి గురవుతున్న జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శనివారం మచిలీపట్నం లో విలేకరులు తో మాటలాడుతూకృష్ణ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి లిటిగేషన్ నిమిత్తం మచిలీపట్నం వస్తున్న కక్షిదారులకు మరియున్యాయవాదులకు కోర్ట్ ఫీజ్ స్టాంప్లు, అడ్వకేట్స్ వెల్ఫేర్ స్టాంపులు అందుబాటులో లేకపోవడం వలన సకాలంలో వారి యొక్క దావాలు,ఫిర్యాదులను దాఖలు చేసుకోలేకపోతున్నారని బాలాజీ తెలియజేశారు. జిల్లా ముఖ్య కేంద్రంలో 13 కోర్టులు విభియోగదారుల ఫోరమ్, జాయింట్ కలెక్టర్ కోర్ట్ లు ఉన్న జిల్లా కోర్టు స్టాంప్ వెండర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉ ండటం వలన న్యాయవాదులు ఇబ్బంది పడుతున్నారు. న్యాయవాదుల సంక్షేమ సంఘం స్టాంపులను మరియు ప్రతి పిటీషన్ అంటించవలసిన కోర్టు ఫీజు లేబుల్స్ ను బ్లాక్ మార్కెట్లో బహిరంగంగా అమ్మడం జరుగుతున్న రిజిస్టర్ అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శమని బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్టర్, జిల్లా జడ్జి ఉన్న మచిలీపట్నంలోని బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్ముతుంటే సంబంధిత అధికారులు లో కదలిక లేకపోవడం విచారకరమని బాలాజీ అన్నారు. తక్షణమే జిల్లా కోర్టులో కక్షిదారులుకి న్యాయవాదులకు అందుబాటులో ఉండే విధంగా స్టాంప్ వెండర్ని ఏర్పాటు చేయాలని జిల్లా ముఖ్య కేంద్రంలో జరుగుతున్న స్టాంపుల బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని బాలాజీ జిల్లా అధికారులు కోరారు

## అహింసా వాది నేటి గాంధీ కి హింసిస్తామంటూ బెదిరింపులు

### కోర్టు అనుమతితో నిందితునిపై కేసు నమోదు చేసిన గవర్నర్ పేట పోలీసులు




**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గాంధీదేశం ట్రస్టునిర్వాహకుడు, అహింసా వాది, నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ని ఫోన్ కాల్స్ తో బెదిరింపుకు పాల్పడుతున్న నిందితునిపై గవర్నర్పేట పోలీసులు కేసు నమోదు చేశారు. గాంధీదేశం ట్రస్ట్నిర్వాహకుడు రామిశెట్టి రామచంద్ర నాగరాజన్ (నేటి గాంధీ) వెండి గ్లాసులు,వెండి గిన్నెలు, తయారు చేస్తున్నారు. తద్వారా చాలామంది కి జీవనోపాధి కల్పిస్తున్నారు. అంతే గాకుండా గాంధిదేశం సోషల్ వేల్ఫర్ ట్రస్టు ద్వారా అనాధాలకు, నిరుపేదలకు స్వచ్ఛంద సేవలు చేస్తూ ఎంతో మంది చిన్నారులని చదివిస్తున్నారు. గాంధేయవాది గా మారి నేటి గాంధీ గా పేరుతెచ్చుకున్న ఆయన్ని కూడా బెదిరింపులకు గురిచేస్తూ మనశ్శాంతి లేకుండా చేస్తున్న ఓ వ్యక్తిపై నేటి గాంధీ గవర్నర్ పేట పోలీసులకు ఇటీవల ఆయన పిర్యాదు చేసారు. నిందితునికి తనకు వెండి వ్యాపార పరమైన ఆర్థిక లావాదేవీలు వున్నాయని వాటికి సంబంధించిన లెక్కలు ఇరువైపులా కూర్చుని తేల్చాల్సింది పోయి పోనుల్లో భేదిరించడం,తన చేతుల్లో రౌడీలు ఉన్నారని భయపెట్టడం జరుగుతున్న విషయంలో ఫోన్ వాయిస్ రికార్డుల సహా నేటి గాంధీ పోలీసులను ఆశ్రయించారు. వ్యాపార లావాదేవీలు గవర్నర్ పేట పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నందున పోలీసులు కోర్టు వారి సలహా మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేటి గాంధీ(54)ను దుర్భాషలాడిన వెండి వస్తువుల వ్యాపారి భరత్ పై ఊర్మిళానగర్ కు చెందిన నాగరాజన్ గవర్నర్పేట జైహింద్ కాంప్లెక్సులోని వెండి వస్తువుల వ్యాపారి భరత్ వద్ద వడ్డీ చెల్లించేలా ఆరువుపై వెండి వస్తువు తీసుకుని కొంత సొమ్ము చెల్లించారు. మిగిలిన సొమ్ము చెల్లించాలంటూ భరత్ఆయనపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా మరి కొంత సొమ్ము అదనంగా చెల్లించాలని దుర్భాషలాడారు. దీనిపై నాగరాజన్ ఫిర్యాదుతో పోలీసులుభరత్ కేసు నమోదు చేశారు.

## వైసిపి నేతల వ్యాఖ్యలపైనిప్పులు చెరిగిన టిడిపి నేత బుద్దా వెంకన్న

- ■ మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ లు మతి భ్రమించి మాట్లాడుతున్నారు
- ■ ఒకరు కోడి గుడ్ల మీద ఈకలు పీకుతాడు
- ■ మచిలీపట్నం లో అత్యధిక మెజారిటీ తో నిన్ను, నీ కుమారుడిని ఓడించారు



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు ఛీ కొట్టిన వీళ్లు చంద్రబాబు పై విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా చంద్రబాబు మారిస్తే...దాన్ని జగన్ అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారు. ఆరు అడుగుల నిజాయితీ కి నిదర్శనం చంద్రబాబు ఐతే ఐదు అడుగుల తాచుపాము జగన్ అని అభివర్ణించారు. ఈ తాచుపాముకు తన మన బేధంలేదు.. ఎవరినైనా కాటేస్తాడన్నారు. వైయస్, జగన్ లు ఎన్ని విచారణ లు చేసినా చంద్రబాబు తప్పు చూపలేకపోయారు. చివరకి తప్పు కేసులతో చంద్రబాబు ను జైలుకు పంపారని దేశం మొత్తం, ఇతర దేశాల్లో స్థిరపడిన వారంతా చంద్రబాబు కు మద్దతు గా నిలిచారని మీరు చేసిన పిచ్చి పనులకు ప్రజలు మిమ్మలను తరిమి కొట్టారనే విషయాన్ని గుర్తుంచుకోకుండాఇంకా అబద్దాలు తోప్రజలను మాయ చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. పేర్ని నాని నీ కపట మాటలు మానుకుని బుద్ధి తెచ్చుకోగుడివాడ అమర్నాథ్ సాక్షి పత్రిక లో వచ్చినవే చెబుతాడని ఎద్దేవా చేశారు. నెల రోజుల్లో నే రాష్ట్రం లోమార్పు తెచ్చిన మనిషి చంద్రబాబు గొప్పతనమే అన్నారు. అధికారులతో సమీక్ష చేసి, శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారు. జగన్ ఐదేళ్లల్లో ఎప్పుడు అయినా అధికారులతో ఇలా మాట్లాడారాకమీషన్ లు, కాంట్రాక్టులలో మామూళ్ల కోసం జగన్ మీటింగ్ లు పెట్టాడు. వైసిపి నాయకుల్లారా సిగ్గు తెచ్చుకోండి... లేదంటే జనం ఇంకా ఇంకా తమిమి కొడతారని బుద్దా హెచ్చరించారు. వైసిపి లో జగన్ నుంచి కిందిస్థాయి వరకు అందరకీ పదవీ కాంక్షతో బతుకుతున్నారని హేళన చేశారు. బి పి సి ఎల్ నేడు చంద్రబాబు పై నమ్మకం తో ముందుకు వచ్చింది. మీ జగన్ ను చూసి పారిశ్రామిక వేత్త లు భయంలో వెనక్కి వెళ్లిపోయారని గుర్తు చేశారు. కియా, అమర్ రాజా కంపెనీ విషయంలో వాటాలు అడగలేదా మీవేధింపుల వల్లే గా వాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయిందని ఆరోపించారు. అత్యధిక మెజారిటీ తో ఓడిపోయిన మీరు ఇప్పుడు సిగ్గు, శరం లేకుండా వాగుతున్నారుభోగాపురం పనుల్లో పర్సంటేజీలు అడగలేదా మీరు. గుడివాడ అమర్నాథ్, పేర్ని నానిలుకు మైండ్ పోయింది. పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకుని మీ కులం వాళ్లతో ఛీ కొట్టించుకున్నారని ధ్వజమెత్తారు. మా సిఎం సంయమనం పాటించాలని మమ్మలను ఆపారు. మీరు ఇంకోసారి అబద్దాలు ప్రచారం చేస్తే తగిన బుద్ధి చెబితాం. చంద్రబాబు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ అమలు చేస్తారునెల రోజుల్లో అన్నీ అయిపోవడం సాధ్యమా మీ జగన్ ఇదే నెల రోజుల్లో పదవులు పంచుకునే పనిలో ఉన్నాడు. చంద్రబాబు ఢిల్లీవెళ్లి నిధుల కోసం కృషి చేస్తున్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులు సరి చేయడానికి చంద్రబాబు కష్ట పడుతున్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని బుద్దా ధీమా వ్యక్తంచేశారు. 74 యేళ్ల వయసులో 24 య్ల కుర్రాడిలా చంద్రబాబు పరుగులు పెడుతున్నారుముసలి వాడు అంటున్న మీరు ముందు మీ జగన్ ఎప్పుడు బయటకి వచ్చాడో చెప్పండినిజమైన ముసలి వాడు, చేవ, సత్తువ లేని వ్యక్తి జగనే అన్నారు. మీ పార్టీ లో నాయకులు మైండ్ పోయి నోటికొచ్చిన విధంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని వాగితే ... రోడ్ల మీద తిరగలేరు . మీ రాక్షస పాలన తట్టుకోలేకే మళ్లీ చంద్రబాబు కావాలని ప్రజలు గెలిపించారు. నెల రోజులకే గుండెలు బాదుకుంటే ఎలా... త్వరలోనే సుపారిపాలన ఎలా ఉంటుందో చంద్రబాబు చేతల్లో చూపిస్తారని బుద్దా అన్నారు.

## వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

■ క్షేత్రస్థాయిలో పర్యటించిననగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా నగరం మొత్తం పర్యటించి వర్షం వల్ల రోడ్ల పైన నిల్వ ఉన్న నీళ్లను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎయిర్ టెక్ మిషన్స్ సాయంతో నిరంతరం శుభ్రపరుస్తుండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ముందుగా బెంజ్ సర్కిల్ జంక్షన్ గురునాన కాలనీ జంక్షన్ రహదారుల పై ఉన్న వర్షపునీటి నిల్వలను వెంటనే తీసివేయాలని వర్షపునీరు రోడ్ల పైన నిల్వ ఉండకుండా ఉండేందుకు సైడ్ డ్రైన కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ వర్షపు నీరు సైడ్ డ్రైన్లో ప్రవహించే విధంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటూ ఉండాలని. అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు వారి వారి పరిధిలో ఫీల్డ్ లో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ వర్షపు నీటి నిల్వలను శుభ్రపరచాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు, ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా నగరంలో ప్రతి సర్కిల్లో వర్షపు నీటిని పరిశుభ్రపరచడమే కాకుండా పొంగుతున్న మురుగును, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశాలు ఇచ్చారు. ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర గల బందరు కాలువ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్, మహానాడు రోడ్డు మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్, మహానాడు రోడ్ ఎన్. ఏ. సి ఫంక్షన్ హాల్ దగ్గరున్న రైవస్ కాలువ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్ ఎండింగ్ పాయింట్ , క్షేత్రస్థాయిలో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు తో కలిసి పరిశీలించారు. నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటకం ఉండకుండా అందులో ఉన్న వ్యర్థాలన్నీ తొలగించి వర్షపు నీరు సజావుగా వెళ్లేటట్టు చూడమని ఆదేశాలు ఇచ్చారు. మూడు సర్కిల్లో జోనల్ కమిషనర్లకు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ తమ తమ పరిధిలో ఉన్న అని ఔట్ ఫాల్ డ్రైన్ లను, ఆ డ్రైలు ప్రవహించే చిట్టచివరి ప్రాంతం వరకు సాయంత్రం కల్లా పూడికలన్నీ తీసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నగర నూతన పోలీసు కమిషనర్ దంపతులు



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శనివారం విజయవాడ నగర నూతనపోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, ఐ.పి.ఎస్ దంపతులు శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరము వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## ప్రసాద్ రావు ను పరామర్శించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూలై 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని చీమలమర్రి ప్రసాద్ రావు ను శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారవనేని చంద్రశేఖర్, పామూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రసాద్ రావు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో కనిగిరి పట్టణంలోని తమ స్వగృహానికి చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న బైరెడ్డి, దారపనేని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విశ్రాంత ఉద్యోగిగా ఉంటూ కీర్తిశేషులు ఇరిగినేని తిరుపతి నాయుడుతో సన్నిహిత సంబంధం కలిగి ఉండడంతో తిరుపతి నాయుడుకి ప్రత్యేక సలహాదారుగా సేవలందించారని, తదనంతరం శాసనసభ్యులకు ప్రత్యేక సలహాదారుగా సేవలను అందించారని ప్రసాద్ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ విడనాడి ఆరోగ్య వంతులుగా ఉండేందుకు కృషి చేయాలని ప్రసాద్ రావు ను కోరారు.

## అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐదేళ్ల గ్రహణం వీడిన అమరావతి రాజధాని నిర్మాణం కోసం విజయవాడ పశ్చిమ నియోజకవర్గాని చెందిన ఇద్దరు మేముసైతం అంటూ విరాళాలు అందించారు. శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీనియర్ మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారావేత్త ఏపీ ఫర్నిచర్ అధినేత షేక్ యాసీన్, ఫర్నిచర్ ప్యాలస్ అధినేత మొహమ్మద్ ఇంతియాజ్,సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ లక్షా వెయ్యి నూట పదహార్లు విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శనివారంశ్రీ దుర్గ రెసిడెన్సీ, భవానిపురం, విజయవాడ కు చెందిన బాడిత శంకర్ రావు మరియు కుటుంబసభ్యులు రూ. 1,01,116/-లను ఆలయం నందు జరుగు శాశ్వత అన్నదానము నకు విరాళముగా ఆలయ సహాయ కార్యనిర్వాహనాధికారి ని కలిసి అందజేశారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఏఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## పుట్టపర్తి లో నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**పుట్టపర్తి ఏప్రిల్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సత్యసాయి సేవా సంస్థలు జాతీయ స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించడానికి సర్వంసిద్ధం చేశారు. శనివారం పుట్టపర్తి హిల్వ్యూ స్టేడియంలో ఏర్పాట్లను ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షించారు. 2024 జులై 14 నుంచి 2025 జులై 25 వరకు ఏడాదిపాటు దేశీయంగా క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు.

# తండోపతండాలుగా తరలి వచ్చిన మహిళా భక్త బృందాలు శ్రీ దుర్గమ్మ కి ఆషాడం సారె సమర్పణ

**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైకి శనివారం తండోపతండాలుగా తరలి వచ్చిన మహిళా భక్త బృందాలు శ్రీ కనకదుర్గమ్మ కి ఆషాఢ సారె సమర్పించారు. ఆషాఢ మాసం సంధర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటలో భాగముగా శనివారం ఉదయం నుండి సా. 6గం. ల వరకు విజయవాడ నుండి ఉయ్ కనెక్ట్ సంస్థ తరపున -100 మంది, ఉయ్యూరు నుండి కాటూరు గ్రామ సంఘం వారి బృందం -100 మంది, ఉంగుటూరు నుండి శ్రీ సీతారామ ఆంజనేయ భజన బృందం -100 మంది, విజయవాడ నుండి ఎమ్ కిరణ్ కుమార్ బృందం -150 మంది, తెలప్రోలు శ్రీ రంగమ్మ తల్లి కోలాటం సంఘం వారి బృందం -40 మంది అమ్మవారి కి ఆషాఢ మాసం సారె సమర్పించారు. అలాగే విజయవాడ నుండి నాగమణి బృందం -40 మంది, తాడిగడప నుండి శ్రీ కృష్ణ రెసిడెన్సీ భక్తి బృందం -50 మంది, తాడేపల్లి నుండి పూజిత బృందం -40 మంది, కృష్ణలంక అంకమ్మ తల్లి దేవస్తానం నుండి -40 మంది, చిట్టినగర్ నుండి రాజేశ్వరి బృందం - 30 మంది, విజయవాడ నుండి ముక్తేశ్వర రావు బృందం - 30 మంది, మధురానగర్ నుండి కనకదుర్గా సేవా కమిటీ బృందం -30 మంది, విజయవాడ నుండి శ్రీ దేవీ బృందం -37 మంది, విజయవాడ చిట్టినగర్ నుండి పి.కమల బృందం - 50 మంది, విజయవాడ కుమ్మరిపాలెం నుండి రమణ బృందం-50 మంది, విజయవాడ నుండి రజనీ బృందం -40 మంది, విజయవాడ నుండి దాసాంజనేయ స్వామి భక్త బృందం - 90 మంది, గుంటూరు నుండి ఎస్ రాధా బాయి బృందం - 60 మంది, విజయవాడ నుండి కే భవాని బృందం -30 మంది, విజయవాడ నుండి ఎన్ హైమవతి గ బృందం -35 మంది,అలాగే హనుమాన్ జంక్షన్ నుండి కె ప్రభావతి బృందం - 30 మంది, గన్నవరం నుండి పి దుర్గా భవానీ బృందం - 30 మంది, విజయవాడ నుండి విజయదుర్గా సేవా సమితి వారి బృందం -50 మంది, విజయవాడ నుండి అంజనీ భక్తి బృందం -40 మంది, విజయవాడ నుండి సి ఆదిలక్ష్మి బృందం - 70 మంది, విజయవాడ నుండి యు ఇందిరా బృందం - 50 మంది, విజయవాడ నుండి ఎల్ సుహాసిని బృందం - 50 మంది, విజయవాడ నుండి జనార్ధన్ బృందం - 40 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 73 పైగా బృందముల వారు కలిపి మొత్తం 2159 మంది పైగా బృంద సభ్యులతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేయగా వారికి ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు మరియు అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహింపజేసి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది.





## అంగరంగ వైభవంగా సాగిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర!!!



**మచిలీపట్నం జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగర పురవీధుల్లో శనివారం శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర శ్రీ వాసుదేవ గోశాల నిర్వాహకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల విందు గాసాగింది, జగన్నాథ స్వామి కి భక్తులు దారి పొడవునా హారతులు ఇస్తూ, సంగీత , నృత్య కోలాటాలతో రథయాత్ర ముందు భక్తులు రథం లాగుతూ హరినామ సంకీర్తనలతో మారుమొగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వాసుదేవ గోశాల నిర్వాహకుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ...జగన్నాధుని రథయాత్రలో పాల్గొనడం వల్ల అనేక పుణ్యఫలితాలు వస్తాయి అన్నారు. భక్తుల అందరి సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం మచిలీపట్నంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జగన్నాధుని రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పల్లపాటి సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

## అక్షరాస్యతతో అభ్యున్నతి సాధ్యం

### నిమ్రా లో ముగిసిన అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలు




**ఇబ్రహీంపట్నం జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి): –**నిమ్రా ఫార్మసీ కళాశాల గతం వారం రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలు శనివారం ముగిసాయి. అంతర్జాతీయ అక్షతా దినోత్సవం సందర్భంగా నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో వారం రోజులుగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా మూలపాడు జడ్పీహెచ్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు అక్షరాస్యతపై వ్యాసాసన, పోస్ట్ గ్రీటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ పిల్లర్ మాట్లాడుతూ అక్షరాసతోనే వ్యక్తిగత అభ్యున్నతి సాధ్యమని, ప్రతి ఒక్కరూ చదువుకోవటం ద్వారా సమాజ అభివృద్ధి చెందుతుందని, నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు కు పునాదులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, విద్యులత,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రామినేని వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా "అన్నదానం."

**రెడ్డిగూడెం జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం, బూరుగగూడెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రామినేని వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారి కుమారులు రామినేని చక్రధర్, రామకృష్ణ ద్వారా రెడ్డిగూడెం "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్నదానం)నిర్వహించారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా జరుగుతున్న ప్రేమవిందు కార్యక్రమానికి రామినేని వెంకటేశ్వరరావు తమ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా సహకరిస్తూ ఉన్నందుకు వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



## కళ్యాణదుర్గంలో రైతు బజార్ ను ప్రారంభించిన ఆర్డీవో

**కళ్యాణదుర్గం జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి):** కళ్యాణదుర్గం పట్టణంలో రైతు బజార్ ను ఆర్డీఓ రాణి సుస్మిత శనివారం ప్రారంభించారు. నిత్యావసర వస్తువులను తక్కువ ధరకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు బజార్ ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు కిలో కందిపప్పు రూ. 160లు, కిలో మేలురకం బియ్యం రూ. 45లకు విక్రయిస్తున్నట్లు రైతు బజార్ నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని కళ్యాణదుర్గం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా యం సుహాసిని
- ఇబ్రహీంపట్నంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల తనిఖీల



**ఇబ్రహీంపట్నం జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి): –**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా యం సుహాసిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సీజనల్ వ్యాధులు నివారణా చర్యలు తనిఖీలలో భాగంగా ఇబ్రహీంపట్నం సందర్శించడం జరిగినది.ఆ సందర్భంగా పి.హెచ్.సిలో కాన్పు అయిన తల్లి, బిడ్డ లను పరిశీలించడం జరిగినది.వారికి అందిన సేవలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఆశా కార్యకర్తలు,ఏ.ఎన్.ఏం లతో సమావేశం ఏర్పాటు చేసి వారిని వాంతులు విరోచనాలు, జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,అదే విధంగా ప్రజలనే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలు ఆచరించాలి అని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ పర్వీన్, ప్రజారోగ్య సి.హెచ్.ఓ శ్రీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.తదుపరి చంద్రాల పి.హెచ్.సి పరిధిలోని కీర్తిరాయుని గూడెం గ్రామంలోని పోరాట నగర్ లో జ్వరం కేసులు నమోదు అయిన దృష్ట్యా అక్కడ స్కూల్ లో నిర్వహిస్తున్న వైద్య శిబిరం సందర్శించడం జరిగినది. 9 వైద్య బృందాలు 367 ఇంటింటి సర్వే ద్వారా 1356 జనాభా సర్వే నిర్వహించడం జరిగినది. లార్వా గుర్తింపు సర్వే నిర్వహించడం జరిగినది.బ్లీచింగ్ చెల్లించడం జరిగినది.అదే విధంగా లార్విసైడ్ స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగినది.ఫాగింగ్ కార్యక్రమం చేయుటకు ఏర్పాటు చేయడం జరిగినది.మండల మరియు పంచాయతీ అధికారులు సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు,వైద్యాధికారి డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ,సబ్ యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,ఏ.ఎన్.ఏమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరుకు రోడ్డుతో అవస్థలు

- అక్రమ పార్కింగ్ అడ్డాగా మారిన ఎన్టీటీపీఎస్ రహదారి
- అడ్డగోలు ట్రాఫిక్ తో విద్యార్థులు,ఉద్యోగస్తుల అవస్థలు
- పోలీస్, మున్సిపల్ అధికారులు స్పందించాలని వినతి





**ఇబ్రహీంపట్నం, జూలై 13 (వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక ఎన్టీటీపీఎస్ ప్రధాన రహదారి అక్రమ పార్కింగ్ కు నిలయంగా మారింది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నుంచి గణాంక కార్యాలయం వరకు రహదారికి ఇరువైపులా లారీలు, టిప్పర్లు, స్కూల్ బస్సులు, కార్లను రోజుల తరబడి అక్రమంగా నిలిపి ఉంచుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ క్వార్టర్స్ మధ్యలో ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని లారీ యజమానులు పార్కింగ్ జోన్ గా వినియోగించుకుంటున్నారు. 24 గంటలూ అక్రమ పార్కింగ్ వల్ల ఎన్టీటీపీఎస్ రహదారి కుచించుకుపోయింది. గతంలో ఇరుకుగా ఉన్న ఈ రహదారిని విస్తరణ చేపట్టారు. అక్రమ పార్కింగ్ వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారి ఇరుకుగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.రహదారి పక్కన లోడు లారీలు, టిప్పర్ లను నిలిపి ఉంచడంతో ఆ మార్గంలో తాగునీటి సరఫరా పైపులైన్లు పగిలిపోయి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టేందుకు అక్రమ పార్కింగ్ ఆటంకంగా మారింది. దీనికి తోడు రహదారిపై ఆవులు, కోతులు, కుక్కల సంచారంతో సమస్య తీవ్రంగా ఉంది. ద్విచక్ర వాహన చోదకులకు ఆవులు, కుక్కలు అడ్డువచ్చి అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్లు, ట్రిపుల్ రైడింగ్ తో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ రహదారిలో దుకాణదారులు డ్రెయినేజీలను అక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి రెండు రోజుల క్రితం డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికైనా పోలీసులు, రవాణా శాఖ, మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్ ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భగత్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**పెనుగొండ జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి):**శ్రీసత్య సాయి జిల్లా పరిగి మండలం కొడిగెనహల్లి పంచాయతి బాలాజీ కాలనీలోని శ్రీభక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణంలో శనివారం భగత్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ సత్యనారాయణ, పర్యవరణ వేత్త భాస్కర్ రెడ్డి, ఎ ఎస్ ఐ వెంకటేషులు, ఆలయ కమిటీ సభ్యులు, భగత్ సింగ్ సేవాసమితి సభ్యులు, భగత్ సింగ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఒక్కరోజు ఆదాయం రూ 37 లక్షల 3 వేల 32 లు

**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడలో ఇంద్రకీలాద్రిపై శనివారం భక్తులు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విశేషముగా విచ్చేస్తున్న భక్తుల వల్ల అనూహ్యముగా అమ్మవారి ఆలయ ఆదాయ పెరిగిందని ఆలయ అధికారులు అధికారికంగా ప్రకటించారు. శనివారం సా.07.00 గంటల వరకు వివిధ టికెట్ల ద్వారా మొత్తం సమకూరిన ఆదాయం: రూ. 37,03,032. లనిఅధికారులుతెలిపారు - దర్శనం టికెట్ల ద్వారా - రూ. 20,88,000/- లు.రూ. 500 టికెట్ల (2525) ద్వారా రూ. 12,62,500/- లు. రూ. 300 టికెట్ల (1112) విక్రయం ద్వారా రూ. 3,33,600/- ఆదాయం సమకూరిందని అలాగే - రూ. 100 టికెట్ల (4745) అమ్మకం ద్వారా రూ. 4,74,500/- ఆదాయంసమకూరిందని కేశఖండనటికెట్ల-2359మంది. 45,746 లడ్డు ప్రసాదం (రూ. 15) 1,77,60/-పులిహోర (రూ.10) టికెట్లు.విరాళాముల ద్వారా రూ.3,15,819/-లు వచ్చాయని డిప్యూటీ కలెక్టర్ ,మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి కే ఎస్ రామారావు తెలిపారు.

## రాష్ట్ర పర్యాటన రంగానికి ఇక పునర్జీవమే



**విజయవాడ పశ్చిమ జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఐదేళ్ళ పాటుగా సాగిన అవినీతి పాలనలో అన్ని రంగాల్లో సంక్షోభం తాండవించిందని ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ,డివిజన్ జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్, అనూష దంపతులు అన్నారు.రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సారధ్యంలో ఇకనుండి పర్యాటక రంగానికి పునర్జీవమే అన్నారు. శనివారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష ని తిరుపతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ జనసేన పార్టీ నాయకురాలు తి రుపతి అనూష బృందంతో పాటుగాఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్,ఎండి ఆయాజ్, పసుపులేటి నాగకృష్ణ, కొల్లు నాగ వివేక్, భాగ్యరాజ్ పాల్గొన్నారు..

## మొహారం అంటే త్యాగానికి నిదర్శనం

- పీర్ల పండుగలో పాల్గొన్న జంపాల,రాజా



**ఇబ్రహీంపట్నం జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి):–** మొహరం పండుగ అంటే త్యాగానికి నిదర్శనంగా నిలుస్తోంది అని తెలిపారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జంపాల సీతారామయ్య. మొహర్రం పండుగ సందర్భంగా మండల అధ్యక్షుడు రామినేని రాజా తో కలిసి శనివారం నాడు మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో పీర్ల చావిడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో ఊరేగింపుగా పీర్లకు చాదర్ ను పూలమాలు తీసుకువెళ్లి సమర్పించారు. అనంతరం పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ నిర్వహించి, నిప్పుల గుండం తొక్కి తమ నమ్ముకున్న ధర్మానికి దేనికైనా సిద్ధంగా ఉంటామని తెలిపేందుకే మొహరం పండుగ ప్రత్యేకత అని తెలిపారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చలపతి, గోపి, టిడిపి ముస్లిం నాయకులు మస్తాన్వలి,పఠాన్ ఖాజా, కరీముల్లా, మున్నా, ఉమర్షా తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డుల ఎన్టీఆర్ ఆరోగ్య రథ సేవలు

**హిందూపురం జూలై 13(వార్తా ప్రభ ప్రతినిధి):**హిందూపురం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు నింకంపల్లిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అధ్వారంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు షుగర్, బీపీ, థైరాయిడ్, మాత శిశువుల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డైమండ్ బాబా, రాష్ట్ర మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఫాజిల్, ఇంచార్జ్ జబీబుల్లా, శీన లోకీ హరి పాల్గొన్నారు

# తొలి ఏకాదశి ఎప్పుడు? జూలై 16 లేదా 17న?

## ఈ రోజున ఏమి చేయాలి? ఏమి చేయకూడదో తెలుసా..!



హిందువులకు ఏకాదశి తిథి ముఖ్యమైనది. ప్రతి మాసంలోని కృష్ణ , శుక్ల పక్ష ఏకాదశి తిథి ప్రపంచాన్ని పోషించే విష్ణువు ఆరాధనకు అంకితం చేయబడింది. అంతేకాదు శుభ ఫలితాలను పొందడానికి ఈ రోజున ఉపవాసం కూడా ఆచరిస్తారు. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల గత జన్మలలో చేసిన పాపాలు నశిస్తాయనే నమ్మకం ఉంది. ఆషాఢ మాసంలో దేవశయని ఏకాదశి లేదా తొలి ఏకాదశి రోజున చేసే ఉపవాసం చాలా విశిష్టమైనదిగా పరిగణించబడుతుంది. ఈ ఏకాదశిని తొలి ఏకాదశి, దేవశయని ఏకాదశి, పద్మనాభ ఏకాదశి, హరిశయని ఏకాదశి అని కూడా అంటారు. ఆషాఢమాసంలోని ఏకాదశి రోజున శ్రీ హరి యోగనిద్రకు వెళ్లాడని.. కార్తీకమాసంలో దేవుత్తని ఏకాదశి రోజున మేల్కొంటాడని నమ్మకం. అంతేకాదు తొలి ఏకాదశి నుంచి హిందువుల పండగలు ప్రారంభం అవుతాయని విశ్వాసం. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ 4 నెలలను చాతుర్మాసం అంటారు. చాతుర్మాసంలో ఎటువంటి శుభ కార్యాలని నిర్వహించరు. ఈ 4 నెలలలో ఎక్కువ సమయం భగవంతుని పూజిస్తారు. దేవశయని ఏకాదశి రోజు హిందూ మతంలో చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ రోజుకి జైన మతంలో కూడా ప్రాముఖ్యత ఉంది. జైనులకు కూడా చాతుర్మాసం ప్రారంభమవుతుంది. అంటే ఈ రోజు నుంచి సాధువులు కూడా నాలుగు నెలల పాటు ప్రయాణం చేయరు. ఒకే చోట ఉండి దేవుడిని పూజిస్తారు. దేవశయని ఏకాదశి (తొలి ఏకాదశి) 2024 ఎప్పుడంటే, హిందూ పంచాంగం ప్రకారం ఆషాఢ మాసంలోని తొలి ఏకాదశి లేదా దేవశయని ఏకాదశి తిథి జూలై 16 వ తేదీ మంగళవారం రాత్రి 8:33 గంటలకు ప్రారంభమై జూలై 17వ తేదీ బుధవారం రాత్రి 09:02 గంటలకు ముగుస్తుంది. ఉదయతిథి ప్రకారం.. ఈ సంవత్సరం తొలి ఏకాదశి వ్రతాన్ని జూలై 17న జరుపుకుంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతాన్ని ఆచరించి, నియమ నిష్ఠలతో విష్ణువుతో పాటు లక్ష్మీ దేవిని పూజిస్తారు. ఇలా చేయడం వల్ల శ్రీ హరి అనుగ్రహంతో జీవితంలో సుఖసంతోషాలు, సిరి సంపదలు కలుగుతాయి. దేవశయని ఏకాదశి రోజున ఏమి చేయాలంటే? తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున తలస్నానం చేసి పసుపు రంగు దుస్తులు ధరించాలి. శ్రీ మహా విష్ణువును, లక్ష్మీదేవిని పూజించాలి. ఏకాదశి ఉపవాసం చేస్తానని ప్రతిజ్ఞ చేసి ఉపవాసం పాటించాలి. అంతే కాదు ధనం, ధాన్యాలు, వస్త్రాలు దానం చేయాలి. శ్రీ హరికి నైవేద్యంలో తులసి ఆకులను తప్పనిసరిగా చేర్చాలి. దేవశయని ఏకాదశి నాడు ఏమి చేయకూడదంటే?దేవశయని ఏకాదశి రోజున తామసిక ఆహారాన్ని తినవద్దు, అంతే కాకుండా ఈ రోజు పొరపాటున కూడా అన్నం తినకూడదు.ఏకాదశి రోజున స్త్రీలను, పెద్దలను అవమానించకండి. ఏకాదశి నాడు తులసి ఆకులను మొక్క నుంచి తెంపవద్దు ఉపవాసం ఉన్న వ్యక్తి ఇతరుల పట్లా చెడు ఆలోచనలు యకూడదు.దేవశయని ఏకాదశి నియమాలు: దేవశయని ఏకాదశి రోజున అన్నంతో చేసిన ఆహారం తినకూడదు. ఈ ఏకాదశి రోజున స్త్రీలు తల స్నానం చేయకూడదు.దేవశయని ఏకాదశి రోజున గోళ్లు, వెంట్రుకలు కత్తిరించకూడదు.దేవశయని ఏకాదశి నాడు ఎరుపు లేదా పసుపు రంగు దుస్తులు మాత్రమే ధరించండి.

## కలలో తరచుగా సూర్యాస్తమయం కనిపిస్తుందా... స్వప్నశాస్త్ర ప్రకారం దీని అర్థం ఏమిటో తెలుసా..!

ప్రతి ఒక్కరూ నిద్ర పోయే సమయంలో కలలు కంటారు. ఇది సహజ ప్రక్రియ. కలలకు మానవ జీవితానికి లోతైన సంబంధాన్ని కలిగి ఉంటుందని స్వప్న శాస్త్రం పేర్కొంది. కలలు భావోద్వేగాలు. రకరకాల సంఘటనల కలయికను కలిగి ఉంటాయి. కొన్ని రకాల కలలు తరచుగా వస్తూ.. మనసుని లోతైన గాయం చేస్తాయి. అదే సమయంలో కొన్ని కలలు నిద్ర నుంచి మేల్కొన్న తర్వాత చెదిరిపోతాయి. కొంచెం కూడా ఆ కల ఏమిటో గుర్తుకు రాదు. అయితే స్వప్న శాస్త్రం ప్రకారం ఒక్కో కలకి ఒక్కో అర్థం ఉంది. ప్రతి మనిషికి నిద్రలో కలలు వస్తాయి. ఇంకా చెప్పాలంటే అసలు కలలు కనని వ్యక్తులు ఉండడం అనేది కష్టం. సప్న శాస్త్రం ప్రకారం కలల ప్రపంచం గురించి వివిధ సమాచారం అందించబడింది. కలలో జరిగిన సంఘటనలను ఇతరులతో చెప్పవద్దు అని పెద్దలు అంటారు. కనుక భయానక కలని చూసినప్పుడు దాని అర్థం ఏమిటి, సంతోషకరమైన కలని చూసినప్పుడు దాని అర్థం ఏమిటి? ఇలా వివిధ రకాల కలలకు అర్థాలు స్వప్న శాస్త్రంలో పేర్కొన్నారు. పాములు, పర్వతాలు, రామచంద్రుడు, హనుమంతుడు, గుడ్లగూబ, ఎగురుతున్న పక్షులు, ఇలా రకరకాల సన్నివేశాలు, వివిధ హిందూ దేవతలు కూడా కలలో కనిపిస్తాయి. ఈ వివిధ కలలకు వివిధ వివరణలు ఉన్నాయి. అలాగే నిద్రలో సూర్యాస్తమయం అవుతున్నట్లు లేదా సూర్యాస్తమయం చిత్రం కలలో కనిపిస్తే.. దానికి అర్థం ఏమిటి? స్వప్న శాస్త్రం ప్రకారం.. భవిష్యత్తులో ఆ కల ఏమి సూచిస్తుందో .. ఆ కలకు సంబంధించిన లక్షణలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.. కలలో సూర్యాస్తమయాన్ని చూడటం : కలలో సూర్యాస్తమయాన్ని చూడటం స్వప్న శాస్త్రం ప్రకారం చాలా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటువంటి కలలు ప్రతికూలంగా పరిగణింపబడుతున్నాయి. అయితే అన్ని సమయంలో ఇటువంటి కల అరిష్ట సంకేతం కాకపోవచ్చు. ఎందుకంటే సూర్యాస్తమయం ఒక రోజు ముగింపుని.. కొత్త రోజు ప్రారంభానికి సన్నాహకంగా పరిగణించబడుతుంది. కనుక ఇటువంటి కల పాత అధ్యాయం ముగిసిందని%ొ% ఇక కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని సూచిస్తుందని అంటున్నారు. సవాలుకు చిహ్నం : డ్రీమ్ సైన్స్ ప్రకారం సూర్యుడు కలలో అస్తమించినట్లయితే వ్యక్తిగత లేదా వృత్తి జీవితంలో చాలా సవాళ్లు ఎదురవుతాయని అర్థం. ఈ కల మంచి సమయాల ముగింపుకి.. పోరాటానికి నాందిగా పరిగణించబడుతుంది. కొత్త వ్యాపారాన్ని ప్రారంభించండి : కలలో అస్తమించే సూర్యుడిని చూడటం మంచి సంకేతంగా పరిగణించబడుతుంది. ఇటువంటి కల రావడం అంటే మీరు భవిష్యత్తులో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు అన్నదానికి ముందస్తు సూచన. ఈ కల మిమ్మల్ని ఆధ్యాత్మికత వైపు మళ్లిస్తుంది. అస్తమించే సూర్యుని కలలు కనడం కూడా అంతర్గత బలాన్ని సూచిస్తుంది. శాంతికి ప్రతీక : డ్రీమ్ సైన్స్ ప్రకారం ఎవరైనా సూర్యాస్తమయం గురించి పదేపదే కలలుగన్నట్లు అయితే.. అది శాంతికి చిహ్నం. ఈ కల ద్వారా జీవితంలోని వివిధ సమస్యలు మీ జీవితం నుండి దూరం అవుతున్నాయని అర్థం చేసుకోవాలి. జీవితంలో అపారమైన ఆనందం, శాంతి రాబోతున్నాయి. జీవితం అంటే పని మాత్రమే కాదు, మీ కోసం కూడా కొంత కేటాయించాలని.. కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలని సూచన.

# ఈ రాష్ట్రంలో దళితుల భూములు జోలికి వస్తే... హెచ్చరిస్తున్నాం



-గుండమ్మని చంపిన నిందితులను అరెస్టు చేయాలని,,,,

- జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య

**ఎమ్మిగనూరు జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనాథన హల్లి గ్రామం నందు నిన్నటి దినమున మాదిగ గుండమ్మను పొలం తగాదాల విషయంలోన అగ్రవర్ణ కులాలు ట్రాక్టర్ తోనా గుద్ది,తొక్కించి అతి కిరాతకంగా చంపడంతో నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గ్రామానికి వెళ్లి భౌతికయానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండమ్మ ను చంపిన అగ్రవర్ణ కులాలు శ్రీధర్ రెడ్డి, రాఘవరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి,బోయ రామకృష్ణ, గోవిందు, ఈడిగ



నాగరాజు, రాజసాహెబ్ వీరందరూ కుట్రతోనా చంపడం ఈ రాష్ట్రానికి గొడ్డలి పెట్టు లాంటిది. కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ పరిధి దళిత గిరిజనుల పైన హత్యలు మానభంగాలు భూకబ్జాలు నెమలి విప్పి పింఛం లాగా నాట్యం చేస్తే అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నారు .దళిత గిరిజనుల పైన హత్యలు అడ్డుకట్ట వేయకపోతే కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల మంది మాదిగలు తిరగబడతామని మాట్లాడి, గుండమ్మని చంపిన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపించ లేకపోతే గల్లి నుండి ఢిల్లీ వరకు బాధ్యతలు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించి, బాధిత కుటుంబానికి 2 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి, 50 లక్షలు ఇచ్చి 5 ఎకరాల పొలము, 5 సెంట్లు ఆదోని టౌన్ లోన ఇల్లు కట్టించిఇవ్వాలి. తక్షణమే కర్నూలు కలెక్టర్ కర్నూలు ఎస్పీ గారు ఈ సంఘటన పైన స్పందించి బాధితులకు పరిహారం విషయంలోన నిర్లక్ష్యం చేయకుండా తొందరగా అందే విధంగా చేయాలి. గతంలో నా కర్నూలు జిల్లాలో ఎస్సీ ఎస్టీల పైన హత్యలు దాడులు జరిగిన బాధితులకు పరిహారం ఇంతవరకు కూడా అందలేకపోవడం సిగ్గుచేటు ఈ విషయాన్ని జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం సవాల్ గా చేసుకొని అధికారుల పైన క్రిమినల్ కేసులు పెడతామని మాట్లాడి, గుండమ్మ ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ గంధాల మణికుమార్ జై భీమ్ఆర్పిఎస్ ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మాదాసు రాజబాబు, జై భీమ్ ఎంఆర్పిఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల కమిటీ రాజేంద్ర, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల నాయకులు ఉదయ్ కుమార్, బాలరాజ్,రాజు, ఉరుకుందు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధి తన లక్ష్యం

## -కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 13 (వార్తాప్రభ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో,ప్రభుత్వ సలహాదారుడు వేమునరేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,మోహన్ గౌడ్ మరియు నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని , శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది అని, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,శ్రేయభిలాషుల అభిష్టం మేరకు మరియు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడింది అని , కాంగ్రెస్ పార్టీ లో



చేరితే అభివృద్ధి చెందుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేయాలని,సీసీ రోడ్లు, యు.జి. డి .నిర్మాణం పనులకు, చెరువుల సుందరికరణకు, పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని,పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తియ్యేలా చూడలని,పెండింగ్ ఫ్లై ఓవర్ ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని అదేవిధంగా మియాపూర్ నుండి వరకు ట్రాఫిక్ నివారించదానికి గాను ఒకే పిల్లర్ మీద మెట్రో మరియు ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టేలా చూడలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని,త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగల్లా కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

## బి.ఆర్.ఎస్.నేత రవీంద్ర యాదవ్ డిమాండ్




శేరిలింగంపల్లి,జూలై 13 (వార్తాప్రభ): భారాసలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏమ్మెల్యే ల పైన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.పార్టీ మారిన ఎమ్మెల్యే లు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు.దొంగల్లా పార్టీలు మారడం కాదన్నారు.భారాస నుంచి ఎంత మంది ఎమ్మెల్యేలు పోయినా వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే వారికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు.ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కూడా నియోజవర్గంలోని పార్టీ నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మెరుపు వేగంతో భారాస పుంజుకుంటుందని, రానున్న అన్ని ఎన్నికల్లో భారాస సత్తా ఎంటో చూపిస్తామంటూ పేర్కొన్నారు. పదేళ్ల అధికారం అనుభవించిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.నియోజకవర్గలలో భారాస నేతలు ఉద్యమకారులు గతం లో వాళ్ల తీరుతో ఎంతో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు.అన్ని డివిజన్ లోనూ కొత్త నాయకులను తయారు చేసుకుంటామన్నారు.యువ రక్తం తో భారాస అన్నింటిని ఎదుర్కొని నిలబడుతుందన్నారు.ప్రజా సమస్యలపై నిలదీస్తామని, ఎంతటి వరకైనా పోరాటం కొనసాగిస్తామంటూ రవీందర్ యాదవ్ వెల్లడించారు. కేసీఆర్,కేటీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని గుర్తు చేశారు.కేటీఆర్ పై విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**కామారెడ్డి జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి పట్టణంలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లకు శనివారం పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలో ఉన్న గవర్నమెంట్ ఆసుపత్రి, జెపిఎన్ స్టాచు, పాత బస్టాండ్ ఏరియాలలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లకు జేపీఎన్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన కాగితాలు కచ్చితంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు.

# నేను ఆ నినాదంతో క్యాంపెయిన్ చేయలేదా.. వైసీపీకి షర్మిల సవాల్



**విజయవాడ : జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పచ్చ కామెర్లోడికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే సామెతలా వైసీపీ నేతల తీరు ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. సాక్షి పత్రికలో 'తల్లికి వందనం' ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని తాము అడిగిమన్నారు. అయితే బాబుకి కాంగ్రెస్ తోక పార్టీ అని ముడిపెట్టడం వైసీపీ నేతల అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.ట్విట్టర్ ద్వారా వైసీపీ నేతల విమర్శలకు వైఎస్ షర్మిలారెడ్డి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ నేతలకు కళ్లుండి, వినడానికి చెవులు ఉండి, విజ్ఞత కలిగిన వాళ్లే అయితే తాము చెప్పింది ఏంటో ఒకటికి 10 సార్లు వినాలని హితవు పలికారు. 'తల్లికి వందనం' జీవో 29 క్లారిటీ లేదని, సాక్షి రాసిన వార్తకి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింపజేయాలని తాము డిమాండ్ చేస్తే కూటమి ప్రభుత్వానికి కొమ్ము గాసినట్లు ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా..? : "మేము నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే 24 గంటలు దాటకుండా సర్కారు ప్రజలకు వివరణ ఇచ్చుకుంది. ప్రతిపక్షంగా తల్లుల పక్షాన మేము నిలబడితే కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా అవుతుంది..? %జూ% నేతలకు బహిరంగ సవాల్. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ గారు ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ నినాదంతో నేను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయలేదా? అది మీరు నిలబెట్టుకున్నారా? నిలువునా మోసం చేశారా? అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెబుతోంది" అని షర్మిల తెలిపారు.నాతో అలా ప్రచారం చేయించారు : "ఆ రోజు నా చేత ఊరూరా, ప్రతిచోటా ప్రచారం చేయించడం నిజం కాదా? నేను వైసీపీ కోసం బై బై బాబు క్యాంపెయిన్ చేయడం ఎంత నిజమో అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు రూ.15000 చొప్పున, ప్రతి తల్లికి ఇస్తామని ప్రచారం చేయడం కూడా అంతే నిజం. మరి మీకు రూ.15000 ప్రతిబిడ్డకు ఇచ్చే ఉద్దేశమే లేకపోతే నా చేత ఎందుకు అలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు క్యాంయిన్ చేశారు? సంపూర్ణ మద్యపాన నిషేధం, జలయజ్ఞం పూర్తి చేస్తాం, ప్రత్యేక హొదా సాధిస్తాం అని ఎందుకు క్యాంపెయిన్ చేయించారు? మీరు కూడా ఎందుకు క్యాంపెయిన్ చేశారు? బహిరంగ చర్చకు మీరు సిద్ధమా" అని షర్మిల సవాల్ విసిరారు.

# వామ్మో... కేజ్రీవాల్ కోమాలోకి వెళ్లే ప్రమాదం?



న్యూఢిల్లీ :ఢిల్లీ లిక్కర్ స్కాం కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈడీ నమోదు చేసిన కేసులో శుక్రవారమే సుప్రీంలో కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరు అయినప్పటికీ... సీబీఐ దర్యాప్తు చేస్తున్న కేసులో అరెస్ట్ అవ్వడంతో ఆయన జైల్లోనే ఉన్నారు.అవును... మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ... సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ వెస్టిగేషన్ (సీబీఐ) దర్యాప్తు చేస్తున్న అవినీతి కేసులో అరెస్ట్ అవ్వడంతో ఆయన జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీనిపై ఆప్ ఎంపీ స్పందించారు.ఇందులో భాగంగా... కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టు నుంచి ఉపశమనం లభిస్తుందేమో అనే అనుమానంతోనే సీబీఐ మరో కల్పిత కేసు పెట్టిందని.. ఈ విధంగా తప్పుడు కేసులుపెడుతూ కేంద్రం ఆయన జీవితంతో ఆడుకుంటోందని విమర్శించారు ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్. ఈ సమయంలోనే కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ 8.5కిలోల బరువు తగ్గారని, ఆయన షుగర్ లెవెల్స్ దారుణంగా పడిపోయాయని ఆప్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం రోజు రోజుకీ క్షీణిస్తోందంటూ ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేజ్రీ షుగర్ లెవెల్ 50ఎంజీ స్థాయికి పడిపోయిందని.. ఇది ప్రమాదకర పరిస్థితికి దారి తీస్తుందని అంటున్నారు.వాస్తవానికి మార్చి 21న ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసినప్పుడు ఆయన బరువు 70 కిలోలు ఉందని చెప్పిన సంజయ్ సింగ్... ఇప్పుడు ఆయన బరువు 61.5 మాత్రమే అని వాపోయారు. ఈ క్రమంలోనే సుమారు ఐదుసార్లు కేజ్రీవాల్ షుగర్ లెవెల్ 50 ఎంజీ/డీఎల్ కంటే తక్కువకు వెళ్లిందని, తరచూ ఇలా జరిగితే కోమాలోకి వెళ్లే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భగవద్గీత పఠనం తో మానసిక ప్రశాంతత కలుగుతుంది

**మెట్ పల్లి, జులై 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెట్ పల్లి పట్టణంలో జరిగిన 78 వ గీతా జ్ఞాన మహాయజ్ఞం పరిసమాప్తి సందర్భంగా భగవద్గీత పఠనంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని గీతా ప్రభోదక్ చిలమంతుల ఛత్రపతి తెలిపారు. పట్టణంలోని బస్ డిపో దగ్గర్లో గల అమృత టవర్స్ లో 78 వ గీతా జ్ఞాన మహాయజ్ఞం జులై ఒకటవ తేదీన ప్రారంభమై, జులై 13 శనివారం రోజున ముగిసింది. భగవద్గీత శ్లోకాల ప్రతి పదానికి అర్థాన్ని వివరించి బోధనలు చేశారు. ఈ సందర్భంగా గీతా ప్రబోధక్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ భగవానుడు కేవలం అర్జునునికి మాత్రమే భగవద్గీతను ఉపదేశించాలేదని, అర్జునుడు నిమిత్తమాతృడని, సకల లోకాలకు బోధించాడని తెలిపారు. ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని, పిల్లలకు కూడ అందులోని శ్లోకాలను వివరించి చెప్పాలని, అపుడే వారు పెద్దలపట్ల గౌరవం, భక్తి భావనతో ఉంటారని అన్నారు. పిల్లలలోని భౌతిక, ఆధ్యాత్మిక చింతనలో ఎదుగుదలకై గీతాపఠనం చాలా ప్రోత్సాహకరంగ ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ బాటలో కాంగ్రెస్ లో చేరిన బి.ఆర్.ఎస్.కార్పొరేటర్లు



**శేరిలింగంపల్లి,జూలై 13 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గాంధీతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు,నాగేందర్ యాదవ్,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,సీనియర్ నాయకులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.శేరిలింగంపల్లి లోని మియాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకుడు ఎం.డి.అన్వర్ షరీఫ్,తదితరులు ఎమ్మెల్యే గాంధీ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మోహన్ ముదిరాజ్,మహేందర్ ముదిరాజ్,జాంగిర్,ముజీబ్,కాజా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన అప్పన వీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్,జూలై 13 (వార్తాప్రభ) :** పెదపాడు మండలం, గ్రామానికి చెందిన బాపులపాడు మండలానికి సమీపంలో ఉన్న అప్పన వీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటీ సాధించారని ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి తెలిపారు ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థులు ఇద్దరినీ అభినందిం చారు 580 మార్కులు సాధించిన బల్లారపు సుజన్ ఇవాంజెలిన్ నూ జివీడు త్రిబుల్ ఐటీ , 574 మార్కులు సాధించిన ఎం సాంబశివరావు శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ సాధించారు. ని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చింతా రమాదేవి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మారు బోయిన కోటేశ్వరరావు,సీనియర్ ఉపాధ్యాయులు రవిచంద్ర మోహన్, రామిశెట్టి రమేష్, పి.పరమేశ్వరి, బి.నాగరత్నం,కే.వీరబాబు, ఏ విజయ సారధి తదితరులు విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను హెచ్ఎం, పెదపాడు ఎంఈఓ సబీతి నరసింహమూర్తి, దేవినేని వెంకటరమణ విద్యార్థులను అభినందించారు

# అది శంకర్ 'భారతీయుడు' .. మరి ఇది? : పబ్లిక్ టాక్

- గతంలో వచ్చిన 'భారతీయుడు' ఓ సంచలనం
- సీక్వెల్ గా రూపొందిన 'భారతీయుడు 2'
- నిన్ననే థియేటర్లలో విడుదలైన సినిమా
- కథాకథనాల పట్ల ప్రేక్షకుల అసంతృప్తి





వార్తాప్రభ సినిమా..

శంకర్ .. సౌత్ సినిమా నిర్మాణంలో ఒక కీలకమైన మలుపును .. మార్పును తీసుకొచ్చిన దర్శకుడు. ఆయన ఎంచుకునే చాలా కథలు దేశభక్తి నేపథ్యంలోనే కొనసాగుతూ ఉంటాయి. అలా చాలా కాలం క్రితం ఆయన నుంచి వచ్చిన సినిమానే 'భారతీయుడు'. శ్రీ సూర్యా మూవీస్ బ్యానర్ పై వచ్చిన ఆ సినిమాలో కమల్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేయగా, ఆయన భార్య పాత్రలో సుకన్య .. కూతురి పాత్రలో కస్తూరి నటించారు. ఇక మనీషా కొయిరాలా .. ఊర్మిళ గ్లామర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విడుదలైన ప్రతి ప్రాంతంలో ఆ సినిమా ఒక సంచలనం సృష్టించింది. ఆ సినిమాకి కమల్ మాత్రమే కాదు, ఏఆర్ రెహ్మాన్ కూడా ఒక హీరోనే అని చెప్పుకున్నారు. అంతగా ఆ పాటలు పాప్యులర్ అయ్యాయి. 'అవినీతికి అలవాటు పడితే కన్నకొడుకునైనా కలుపు మొక్కలా పీకేయవలసిందే' అనే భారతీయుడి కాన్సెప్ట్ చివరివరకూ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. అలాంటి ఒక కాన్సెప్ట్ ను హ్యాండిల్ చేసిన తీరు విషయంలో శంకర్ ను అభినందించనివారు లేరు. కానీ రీసెంటుగా 'భారతీయుడు 2' కోసం థియేటర్లకు వెళ్లినవారు మాత్రం ఇది శంకర్ సినిమానేనా? అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కథా పరంగా చూసుకుంటే, భారతీయుడేమిటి? విదేశాలలో తలదాచుకోవడమేమిటి? అంటున్నారు. భారతీయుడి కాన్సెప్ట్ వలన నష్టపోయినవారెవరైనా ఉంటే, వాళ్ల కుటుంబాల వరకూ ఆయన పట్ల నిరసన తెలియజేయవచ్చు. కానీ దేశ ప్రజలంతా ఈ విషయంలో ఒకే తాటిపైకి రావడం ఏమిటనే ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. భారతీయుడు 'మర్మకళ' అనే ప్రాచీన యుద్ధవిద్యను ఉపయోగిస్తూ రౌడీ గ్యాంగ్ పై విరుచుకుపడితే, ఆ మర్మకళ ప్రభావమంటూ, వాళ్లంతా గుర్రంలా గెంతుతూ వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని అంటున్నారు. అసలు ఇది శంకర్ సినిమానేనా? అంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బాలకృష్ణను ఘనంగా సన్మానించనున్న చిత్ర పరిశ్రమ

- నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న బాలకృష్ణ
- సెప్టెంబర్ 1న బాలయ్యకు ఘన సన్మానం
- వేడుకకు రానున్న బాలీవుడ్, ఇతర సినీ రంగాల ప్రముఖులు




సినీ నటుడిగా బాలకృష్ణ ఈ ఏడాది 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. 1974లో వచ్చిన 'తాతమ్మ కల' చిత్రంతో బాలయ్య తన నట జీవితాన్ని ప్రారంభించారు. ఇంత సుదీర్ఘకాలం హీరోగా కొనసాగుతున్న ఏకైన నటుడు ఆయనే కావచ్చేమో. మరోవైపు, ఎమ్మెల్యేగా కూడా ఆయన హ్యాట్రిక్ కొట్టారు. ఒకవైపు సినీరంగం, మరోవైపు రాజకీయరంగంలో సత్తా చాటుతున్న బాలయ్యను సినీపరిశ్రమ ఘనంగా సత్కరించబోతోంది. సెప్టెంబర్ 1న సన్మాన వేడుక జరగనుంది. బాలయ్యను తెలుగు నిర్మాతల మండలి కార్యదర్శి దామోదర ప్రసాద్, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు సునీల్ నారంగ్, ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కలిశారు. సన్మాన కార్యక్రమం గురించి ఆయనతో మాట్లాడారు. బాలయ్య కూడా తన సన్మానానికి అంగీకారం తెలిపారు. సన్మాన వేడుకకు టాలీవుడ్, బాలీవుడ్ సహా ఇతర సినీ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారని సమాచారం.

# ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి హాని కలిగించే చర్యలు వద్దు

- విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త ఈ.ఎ.ఎస్. శర్మ ఫిర్యాదుపై స్పందించిన ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- జీవీఎంసీ అధికారుల వివరణ కోరిన ఉప ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై 13 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలోని ముడసర్లోవ పార్క్ పరిసరాల్లో పర్యావరణానికి హాని కలిగించే ఎలాంటి చర్యలూ చేపట్టవద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ జీవీఎంసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముడసర్లోవ పార్కులో జీవీఎంసీ కట్టడాలు చేపడితే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని విషయాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త ఈ.ఎ.ఎస్. శర్మ రాసిన రాసిన లేఖపై పవన్ కళ్యాణ్ స్పందించారు. నిత్యం వందలాది మంది ప్రజల సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, జీవీఎంసీ ఆ పార్కులో భవనాల నిర్మాణానికి సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ.. ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని కోరారు. ఈ విషయమై తక్షణం స్పందించిన పవన్ కళ్యాణ్ జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. జీవీఎంసీ అధికారులు అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవని పవన్ కళ్యాణ్ కి తెలియచేశారు.

# పుట్టి హరికుమార్ సారధ్యంలో.. మాజీ చైర్మన్ లంకదాసరి పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** ఈరోజు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ లంక దాసరి ప్రసాద్ రావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి ఆయనని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నారగాని అజయ్ బాబు, సీనియర్ పాత్రికేయులు డి.ఆర్.బి ప్రసాద్ రావు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, దినవహీ ఉమా కుమార్, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**స్టేడియం జిమ్‌లో లంకదాసరి పుట్టినరోజు వేడుకలు.. :** నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణం అనుబంధమైన ఎన్టీఆర్ వ్యాయామశాలలో జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన శనివారం ఉదయం మున్సిపల్ మాజీ చైర్మన్, వ్యాయామ సాధకులు లంకదాసరి ప్రసాదరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంకదాసరి బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. స్టేడియం మాజీ కార్యవర్గ సభ్యులు పిఎల్‌వి ప్రసాద్, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు డా॥ సాగిరాజు ఉదయభాస్కరరాజు, గుడివాడ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.వి. సత్యనారయణ తదితరులు లంకదాసరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు






**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** గురజ గ్రామంలో రెండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ని విద్యార్థులకు, రొటేరియన్ ఎలమంచిలి నాగేశ్వర రావు సౌజన్యంతో లక్ష రూపాయలు విలువైన రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, స్కేళ్ళు మరియు ఎరేజర్లు పంపిణీ చేశారు. అంతేకాక ఇద్దరు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థు లకు వారి చదువు నిమిత్తం ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు చొప్పున 60 వేల రూపాయలు కాలేజీ ఫీజుల నిమిత్తం అందజేశారు. రొటేరియన్ ఎ.వి.ఎన్.మారుతి కుమార్ పది వేల రూపాయల విలువైన ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ బెల్ ను బహుకరించారు. పాఠశాలలో పర్యావరణహితం కొరకు రోటరీ క్లబ్ సభ్యులచే మొక్కలు నాటించడం జరిగింది. రోటరీ క్లబ్ సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఉప్పలపాటి శ్రీధర్ కంప్యూటర్ ప్రింటర్, యుపిఎస్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, ఉపాధ్యక్షుడు వై.సుహాస్, కోశాధికారి నరహరిశెట్టి ప్రసాద్, లిటరసి కమిటీ ఛైర్ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మెంబర్ ఎ.మహదేవ దేశాయి, పూర్వాధ్యక్షులు ఎ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, బి.శంకర రావు, ఎమ్.రమణమూర్తి, క్లబ్ సభ్యులు ఎ.జె.ప్రసాద్, జె.ఉమామహేశ్వరరావు, ఎ.వి.ఎన్.మారుతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లతో డీపీఆర్లు..

- ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయిస్తా అధికారులకు స్పష్టం చేసిన ఎంపీ బాలశౌరీ..



**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లాలో కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లతో డీపీఆర్లు సిద్ధం కానున్నాయి. వీటిపై ఎంపీ వల్లభ నేని బాలశౌరి ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం విజయవాడ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ ట్రాన్స్పోర్టు హైవేస్ అధికారులతో భేటీ అయి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు నుంచి పెడన బైపాస్ రహదారికి, పోర్టు నుంచి చిలకలపూడి, చిలకలపూడి నుంచి 216 జాతీయ రహదారికి అనుసందానిస్తూ రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పోర్టు నుంచి వివిధ ప్రాంతాలకు 11 కి. మీ రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే గుడివాడ నుంచి హనుమాన్ జంక్షన్, గుడివాడ నుంచి నూజివీడు, గుడివాడ నుంచి పెడన జాతీయ రహదారులను గతంలో రెండు వరుసల మేర అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందని, నాలుగు లైన్లుగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఎన్ని నిధులు అవసరమవుతాయని ఎంపీ అడగగా.. 120 కి.మీ. మేర రోడ్లు నిర్మించాల్సి ఉందని 3వేల కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీ బాలశౌరి.. ఈ రోడ్లు అన్నింటికీ డీపీఆర్లు తయారు చేయాలని, త్వరలో ఢిల్లీలోని కేంద్ర మంత్రులను కలిసి నిధులు విడుదలకు కృషి చేస్తానని అన్నారు. కృష్ణా జిల్లాలో పలు జాతీయ రహదారులతో పాటు మచిలీపట్నం పోర్టును జాతీయ రహదారులకు అనుసంధానించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని వల్లభనేని బాలశౌరి అధికారులకు సూచించారు.

# సెలవు రోజులో కూడ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్.ఎఫ్.ఐ. శ్రేణులు



**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** ఎస్ఎఫ్ఐ గుడివాడల మండలంలో ప్రభుత్వం సెలవు రోజులలో కుడా తరగతులు నిర్వహిస్తున్న కళాశాల పాఠశాల పై చర్యలు తీసుకోవాలి. సెలవు రోజులలో తరగతులు నిర్వహించి మార్కుల కోసం ర్యాంకుల కోసం విద్యార్థులను చదువు అనే పేరుతో మాన సికంగా నైతికంగా ఒత్తిడి గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి. సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు డిఇఓ మరియు ఆర్ఐఓ లు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణం ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమీర్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సలీం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సయ్యద్ ఆలీకి తారకరామా వాకర్స్ సత్కారం



**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** మక్కా మదీన పవిత్రయాత్ర పూర్తి చేసుకుని స్వస్థలానికి విచ్చేసిన తారక రామ వాకర్స్ పూర్వాధ్యక్షులు సయ్యద్ ఆలీని తారకరామ వాకర్స్ ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నేతలు చిన్నం గంగాధర్, మెరుగుమాల బ్రహ్మయ్య, పి.నాంచారయ్య, దండమూడి సీతారామస్వామి తదితరులు ఆలీని సత్కరించిన వారిలో ఉన్నారు.

# విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి..



**గుడివాడ,జూలై 13 (వార్తాప్రభ) :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను అనేక పేర్లతో విపరీతంగా చార్జీలను పెంచడం జరిగింది. టూల్ ఆఫ్ చార్జి, సర్దుబాటు చార్జీలు అదనంగా విద్యుత్తు వాడటానికి రకరకాల పేర్లతో విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగింది. పేద, మధ్యతరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడ్డారు కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు విద్యుత్ చార్జీలను నియంత్రిస్తామని ఇప్పుడు వచ్చిన అధికార కూటమి ప్రకటించింది. కాబట్టి ఇప్పుడు విద్యుత్ చార్జీలు లో ఉన్నా టూల్ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ఎనర్జీ చార్జీల పేర్లతో ఉన్న అదనపు చార్జీలు తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ విద్యుత్ సంస్కరణను అమలు చేస్తే రాష్ట్రాలకు అప్పులు ఇస్తానని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. అలాగే స్మార్ట్ మీటర్ల ను పెట్టడం, ఈరోజు రైతులు మీద ఉచిత విద్యుత్ ను తొలగించడానికి ఈ మీటర్లు పెడుతున్నారు. కాబట్టి ఆ మీటర్లను పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి, ఎస్.ఎఫ్.ఐ నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసమే తెదేపా గూటికి వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు





**ఎమ్మిగనూరు,జూలై 13 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరులో పలువురు వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు, 5వ వార్డు అమానుల్లా, 7వ వార్డు ఎరుకల సూరి, 11వ వార్డు గట్టు రఫీక్, 15వ వార్డు ఇషాక్, 23వ వార్డు చంద్రమోహన్ రెడ్డితో పాటు 29వ వార్డు రజితమ్మ మరియు వార్డు మెంబర్లు ఇవాళ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి , టీడీపీ పరిశీలకుడు శ్రీరాములు వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైయస్సార్ హయంలో పేరుకు మాత్రమే కౌన్సిలర్లుగా అంటూ వార్డులోని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేక మనసు చంపుకొని బొమ్మల మాదిరి ఉన్నామని, కనీసం ఇప్పుడైనా తమని నమ్ముకొని ఓట్లు వేసిన వార్డు ప్రజలకు చేతనైనంత అభివృద్ధి చెలని నిశ్చయించుకొని డైనమిక్ లీడర్, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు వారు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188